# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 22, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




## బద్దిపోచమ్మకు బోనమెత్తిన భక్తులు



2లో..




2 లో..

# సర్కారు సూచనలు పట్టించుకోని.. బ్యాంకర్లు

**రైతులకు తప్పని లీగల్ నోటీసులు లబోదిబో మంటున్న అన్నదాతలు**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** రుణమాఫీపై ఒక స్పష్టతను ఇస్తూ ఇటీవల ప్రభుత్వం బ్యాంకర్‌లకు పలు సూచనలు ఇస్తూ ఆదేశాలు ఇచ్చినా బ్యాంకర్లు పట్టించుకోవడం లేదు. పాత రుణాలు మాఫీ కాక కొత్త రుణాలు పుట్టక వ్యవసాయ రైతులు అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. పాత రుణాల మాఫీ కాక కొత్త రుణాలు దొరకక వ్యవసాయ రైతాంగం బ్యాంకుల్లో డిఫాల్టర్‌ల జాబితాలో చూపిస్తుండడంతో వ్యవసాయ రైతాంగం ఉక్కిరి బిక్కిరి అవుతుంది. వాస్తవంగా ప్రభుత్వ ఎన్నికల హామీల్లో భాగంగా డిసెంబర్ 11,2018 లోపు ఒక లక్షరూపాయలలోపున్న పంట రుణాలను మాఫీ చేస్తున్నట్లు హామీలు కురిపించారు. ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. మాఫీ చేయనున్న ఒక లక్షరూపాయలలోపు ఉన్న రుణాలను నాలుగు దఫాలుగా రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు విధి విధానాలను ఖరారీ చేసి బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారు.



## రామగుండం ఓ మాఫియా ప్రపంచం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఒకప్పుడు ఉద్యమాలకు ఊతమిచ్చి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఈ రోజు ఓ మాఫియా ప్రపంచంగా మారింది. రామగుండం ప్రాంతంలో ఉద్యోగాల మాఫియా, ఇసుక, బూడిద, బొగ్గు, స్క్రాప్, అధికార పేకాట క్లబ్‌లు, ప్రైవేట్ చిట్టీలు, ఫైనాన్స్ వ్యాపారాలు ఇలా ఒకటి కాదు అనేక రకాల వైట్ కాలర్ నేరాలతోపాటు తాజాగా మెడికల్ కూడా ఓ పెద్ద మాఫియాగా వెలుగులోకి వస్తుంది.




2 లో..

## మొదటి కాన్పు సాధారణ ప్రసవానికే ప్రాధాన్యత

**జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి**



2లో...

**కోరుట్ల, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది ఉన్నారని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోరుట్ల ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.



2వ పేజీలో...

**సిఎం ఆదేశాలతో అంజన్న ఆలయ అభివృద్ధిపై**

## కలెక్టర్‌తో ఎమ్మెల్యే సమీక్ష

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధికై ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేసిన దరిమిలా ఆలయంలో చేపట్టాల్సి న అభివృద్ధి పనుల ప్రణాళిక పై మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషతో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమావేశం అయ్యారు.

## సమిష్టి కృషితోనే మహాశివరాత్రి జాతర సక్సెస్

**కలెక్టర్ అనురాగ్ జయంతి**



**వేములవాడ, ప్రభాతవార్త :** దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడలో జరిగిన మహాశివరాత్రి జాతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది కృషి, ప్రజాప్రతినిధుల సహకారంతోనే విజయవంతం అయిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.

2 లో..

# రామగుండం ఓ మాఫియా ప్రపంచం

మొదటి పేజీ తరువాయి...

నిజానికి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఒకప్పటి చైతన్యం ఆవిరయిందని పిస్తుంది. ఇక్కడ బొగ్గు పుట్టిన నాడే అగ్గి పుట్టింది. గుండాయిజంపై నిరంతరం దాడులు జరిగాయి. గుండాయిజాన్ని కూకటి వేళ్లతో పీకి గోదావరి నదిలో నిలువునా జలసమాధి చేసిన ఉధంతాలు మనకు సజీవంగా కనిపిస్తాయి. అయితే ఇప్పుడు దానికి భిన్నంగా మామూలు కాంట్రాక్ట్ ఉద్యోగాలకు మాయ మాటలు చెప్పి అమాయక నిరుద్యోగులను మోసం, దగా చేసి లక్షల రూపాయలు అక్రమంగా కోట్లాది రూపాయలు వసూలు చేసి దళారులు అక్రమ దందాలకు పాల్పడుతున్నారు. ఇలా ఈ ప్రాంతంలో ఇటీవల గడిచిన రెండు, మూడు సంవత్సరాల నుంచి నడుస్తున్న ఈ తతంగాన్ని ఏ చట్టం, న్యాయం నిరోధించడం లేదని చెప్పవచ్చు. ఎందుకంటే ఇక్కడ ఒక్క ఆర్ఎఫ్సిఎల్ ఉద్యోగాల కుంభ కోణం మాత్రమే కాదు ఇక్కడ గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభం అయిన ఓపెన్ కాస్ట్ గనిలో కావచ్చు, ఇక్కడి మున్సిపల్ కార్యక్రమంలో జరిగే అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు కావచ్చు... లేదా ప్రభుత్వపరమైన ఆసుపత్రిలో లేదా ఆసుపత్రి నిర్మాణం పనులు, మెడికల్ కాలేజీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇలాంటి మాఫియాలకు బంగారు పళ్ళెంలో పెట్టి ఇచ్చిన విధంగా లక్షల రూపాయలు అక్రమదారులకు సువర్ణ అవకాశంగా మలుచుకుంటున్నారు. ఒక్కొక్క ఉద్యోగానికి ఒక్క రేటు, ఏదైనా లక్షల రూపాయలలోనే పేదవారి నుంచి దళారులు వసూలు చేస్తున్నారు. ఉద్యోగాల మోసం బట్టబయలు అయ్యాక ఇక ఈ ఆర్థిఖ సంక్షోభం తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఉధంతాలు కూడా ఇక్కడ సజీవంగా ఉన్నాయి. కుంభకోణంలో ఈ ఉద్యోగాల కోసం మోసపోయిన యువకులకు డబ్బులు ఇస్తామని, దాని కోసం ఒక అఖిల పక్షం కమిటీ ఏర్పాటు చేశారు. అయితే ఇందులో కొంత మందికి డబ్బులు వాపస్ చేశారు. అందులో ఎంత మందికి ఎన్ని డబ్బులు ఇచ్చారు అని ఆ అఖిల పక్షం తేల్చి చెప్పకపోవడం, ఇంతలో ఆ అఖిల పక్షంలో కేవలం ఒకే ఒక వ్యక్తి మినహా దాదాపు అన్ని రాజకీయ పార్టీల సభ్యులు వైదొలిగినట్లు ప్రకటించడం గమనార్హం. ఇంకో విచిత్రమేమంటే ఈ ఉద్యోగాల కుంభకోణంలో అఖిల పక్షం అధికారికంగా 76 మంది దళారులు ఉన్నారు. ఈ డబ్బులు వాపస్ చేయడం మాత్రంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుంది. ఇక ఇసుక, బూడిద అయితే అంతా చీకటి వ్యాప్తంగా వర్ధిల్లుతుంది. ఈ ఇసుక, బూడిద రాత్రి పూట భాజాప్తా రవాణా జరుగుతున్న ఆరోపణలు ఉన్నాయి. ఆరోపణలు మాత్రమే కాదు, జిల్లా స్థాయి అధికారులకు, రెవెన్యూ శాఖ అధికారులకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గోదావరిఖని ట్రాక్టర్ల ఓనర్ల అసోసిమయ ఏషన్ పక్షాన కూడా వ్రాత పూర్వక ఫిర్యాదులు కూడా ఇటీవల చేశారు. అయినా అక్రమ దారుల దందాలు ఆగడం లేదు. అంటే ఈ చీకటి దందాలకు ఏ స్థాయిలో పలుకుబడి ఉందో అంఛనా వేయవచ్చు. ఇక ఈ ప్రాంతంలో ఎన్టీపీసీ ఏరియాలో ప్రముఖ లాడ్జింగ్‌లు పేకాట క్లబ్‌లుగా నడుస్తున్నాయి. ఈ లాడ్జింగ్‌లు కిరాయిలు లీజు లక్షల రూపాయలుగా ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక



ఈ పారిశ్రామిక ప్రాంతంలో బెల్ట్ షాపుల దందాలు, కొన్ని ప్రాంతాలలో అయితే బ్రాండి షాపుల సమీపంలో రాత్రి పూట రాజ మార్గం ద్వారా నడుస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇక్కడ మామూలు బూడిద ఇసుక అన్నట్లుగానే ఉంది. కానీ ప్రస్తుతం ఒక్క బూడిద ప్రతి రోజు ఆరు నుంచి 10లక్షల వరకు నడుస్తుంది. ఇంతకు ముందు అంతకు పై డబుల్ ఉండేదని అంటున్న చెల్లించకుండా రోజూ ఇసుక దిబ్బల నుంచి దాదాపు వందల ట్రిప్పుల ఇసుక ప్రభుత్వానికి చెల్లించాల్సిన చలాన్లు చరెల్లించకుండా బ్లాక్ మార్కెట్ పద్ధతిలో ఇక్కడి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. ఇక చిట్టీల దందాలు కూడా విపరీతంగా నడుస్తున్నాయి. గోదావరిఖని ఎల్‌బినగర్ కాలనీకి చెందిన ఒక చిట్టి నిర్వహాకుడు కోట్లాది రూపాయలు చిట్టి డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇంకా మార్కండేయకాలనీలోని ఓ చిట్టి వ్యాపారి కూడా ఇలాగే సంవత్సరాల తరబడి డబ్బులు ఇవ్వకుండా చుక్కలు చూపిస్తున్నాడని పలు ఆరోపణలు వచ్చాయి. పలుబడి ఉన్న వారు ఏమి చేసిన చెల్లుబాటవుతుంది. ఇక బొగ్గు అక్రమంగా రవాణా జరుగుతుంటుంది. తాజాగా మంగళవారం ఉదయం లారీలో అక్రమంగా తరలిస్తున్నారని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక తాజాగా మెడికల్ మాఫియా కూడా ఒకటి బహిరంగమయ్యింది. ఇక్కడ కొన్ని సంవత్సరాల నుంచి స్థిరపడిన సోకాల్డ్ డాక్టర్లు మాత్రమే అలాంటి సాంకేతిక పరిజ్ఞానం గల యంత్రాలు కొని చెయ్యాలని ఆదేశాలిస్తూ ఎదుటి వారిని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇన్ని రకాల అక్రమాలు కేవలం పోలీసు అధికారులు మాత్రమే బాధ్యులు కాదని, దీనికి ప్రతి శాఖలకు సంబంధిత శాఖలు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు. ఇందులో బెల్ట్ షాపుల నిర్వహణపై ఎక్సైజ్ శాఖ చూడాలి. ఇసుక అక్రమాలపై రెవెన్యూ శాఖ, మైనింగ్ శాఖ లాంటి డిపార్ట్‌మెంట్‌లు చూడాలని, పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. రాగుండం ప్రాంతంలో ఏ శాఖ అధికారులు కూడా ఎందుకు స్పందించడం లేదో, ఇకనైనా తగిన విధంగా

## ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పాఠశాలలు

### జిల్లాలో ఆయిల్‌ఫామ్ లక్ష్యాలను పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మన ఊరు మనబడి పనులపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మోడల్ పాఠశాలలు అభివృద్ధి పనులు కాంపౌండ్ వాల్స్, మరుగుదొడ్లు, కలరింగ్, డైనింగ్‌హాల్, గార్డెనింగ్, విద్యుత్ బ్లాక్‌బోర్డ్స్ తదితర 12రకాల పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవడానికి ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో మూడు పాఠశాలలు ఇప్పటికే ప్రారంభోత్సవం కాగా, 26పాఠశాలలు వారం రోజుల్లో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, 49పాఠశాలలు సివిలన పనులు



ఇతర అభివృద్ధి పనులు పదిరోజుల్లో పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**జిల్లాలో ఆయిల్‌ఫామ్ లక్ష్యాలను పూర్తిచేయాలి**

ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్‌పై అదనపు కలెక్టర్‌తో కలిసి ఉద్యానవనశాఖ అధికారులతో కలెక్టర్ శివలింగయ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకు నాలుగువేల ఎకరాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 2524ఎకరాల ప్లాంటేషన్ పూర్తిచేయడం జరిగిందని, ఇంకా 730ఎకరాల ప్లాంటేషన్ వారం రోజుల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

## బద్దిపోచమ్మకు బోనమెత్తిన భక్తులు

మొదటి పేజీ తరువాయి...



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ ఆలయం శ్రీబద్దిపోచమ్మ అమ్మవారికి మంగళవారం సందర్భంగా భక్తులు బోనమెత్తారు. వివిధ ప్రాంతాల నుండి వేములవాడకు తరలివచ్చిన భక్తులు రాజన్న దర్శనానంతరం బద్దిపోచమ్మకు బోనాల మొక్కు చెల్లించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా మంగళవారం నాడు ఉదయం ప్రత్యేకంగా వండిన నైవేద్యం బోనాన్ని నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చి క్యూలైన్లలో బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనం మొక్కుతో పాటు కల్లుసాక సమర్పించారు. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది.

## సమిష్టి కృషితోనే మహాశివరాత్రి జాతర సక్సెస్

మొదటి పేజీ తరువాయి...

- కలెక్టర్ అనురాగ్ జయంతి



మంగళవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో వేములవాడలో జరిగిన మహాశివరాత్రి జాతర సందర్భంగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన అధికారులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు, ఆలయ అథారిటీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఇంజనీరింగ్ విభాగాలు, ఐ అండ్ పిఆర్, ఇతర ప్రభుత్వ శాఖల క్షేత్ర స్థాయి కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించి అధికారులను అభినందించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమిష్టి కృషితో మహాశివరాత్రి జాతర సక్సెస్ అయిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, ఎన్.ఖీమ్యానాయక్, శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం కార్యనిర్వహణ అధికారి కృష్ణప్రసాద్, ఆర్డీవో టి.శ్రీనివాస్‌రావు, డిఎస్పీ నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు సూచనలు పట్టించుకోని బ్యాంకర్లు

(మొదటి పేజీ తరువాయి..)

తొలి విడత రూ.25వేల లోపు పంటల రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో సదరు నిధులు జమ చేస్తున్నట్లు ఆదేశాలు జారీ అయినా నెలలు గడిచిపోతున్నా నేటికి అనేక మంది రైతులకు రూ.25వేలలోపు ఉన్న రైతుల ఖాతాలో మాఫీ నిధులు జమకు నోచుకోని సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొళ్ళలు ఉన్నాయి. మరో దఫా రూ.50వేల లోపు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం నుండి మరో దఫా బ్యాంకర్లకు ఆదేశాలు జారీ అయినా నేటికి సుమారుగా రూ.37వేల లోపు రుణాలు మాత్రమే మాఫీ అయినట్లు బ్యాంకర్ల నుండి సమాచారం తెలుస్తుంది. ఇటీవల వాణిజ్య బ్యాంకులు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమకు నోచుకోకపోవడంతో రైతులకు లీగల్ నోటీసులు పంపిస్తూ తీవ్రవేధింపులకు గురిచేస్తున్నారని రైతులు ఆవేదన వెలుబుచుతున్నారు. ఇటీవల రుణామాఫీ నిధులు విడుదల చేసిన ఏ రైతుకు ఎన్ని నిధులు జమ అయ్యాయో సదరు వివరాలు సైతం భాధిత రైతులకు బ్యాంకులు వెల్లడించిన వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు రైతు సంఘాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాత రుణాలు మాఫీ కాక, కొత్త రుణాలు పుట్టక బకాయి రుణాలు చెల్లించలేని రైతులను డిఫాల్టర్‌ల జాబితాలో బ్యాంకుర్లు చేర్చుతుండడంతో రైతు కుటుంబాలకు మరే ఇతర రుణాలు తీసుకోకుండా సిబిల్‌స్కోర్ పడిపోతుంది. ఫలితంగా కనీసం మరే ఇతర బ్యాంకుల్లో ఎటువంటి రుణాలు పొందలేక వ్యవసాయ రైతాంగం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ఇటీవల నిర్వహించిన బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో రైతుల రుణాలను మాఫీ చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా వెల్లడించినా బ్యాంకర్ల నుండి మాత్రం అన్నదాతలకు రుణాలు చెల్లింపాలనే వేదింపులు మాత్రం ఆగడం లేదు.

### మొదటి కాన్పు సాధారణ ప్రసవానికే

# ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి...

గర్భిణీ మహిళలకు సేవలు ఏ విధంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలనుఅడిగి వారి సమస్యలపై ఆరా తీసి, కేసీఆర్ కిట్‌ను అందజేశారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పీహెచ్‌సీల ఆశావర్కర్, ఏఎన్ఎంల, సూపర్ వైజర్‌ల పనితీరు గురించి తెలుసుకున్నారు. 102సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకొని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సునీత రాణి, శ్రీలక్ష్మీ, సమీనా, అనీల్, సిందు, సూజర్‌వైజర్ ధనుంజయ్, సిబ్బంది రియాజ్, ఇమ్రాన్, క్రిస్టినా, మల్లేష్‌లు పాల్గొన్నారు.

### సిఎం ఆదేశాలతో అంజన్న ఆలయ అభివృద్ధిపై

# కలెక్టర్‌తో ఎమ్మెల్యే సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

ఈ మేరకు సిఎం కొండగట్టు కు వచ్చిన సందర్భంగా సూచించిన పలు అంశాలపై ఎమ్మెల్యే కలెక్టర్‌తో చర్చించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికలు రూపొందించి కొండగట్టు ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. కొండగట్టులో త్వరలో హనుమాన్ జయంతి ఉత్సవాలు కూడా ఉన్నందున వాటిపై కూడా ఈ సందర్భంగా ఎమ్మెల్యే చర్చించారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

మెట్‌పల్లి - ప్రభాతవార్త : అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంను పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవంను ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు ఉపన్యాస పోటీలు నిర్వహిం చారు. ఈ మేరకు అంతర్జాతీయ మాతృభాష ఆవశ్యకతను గురించి విద్యార్థులు ఉపన్యాసించారు. సమాజంలో మాతృభాషకు ఎనలేని ప్రాధాన్యత ఉందని అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న అంశాలను తెలుసుకోవటానికి మాతృభాష ఎంతో ఉపయోగపడుతుందని కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రసంగించారు. అనంతరం ప్రిన్సి పాల్, తెలుగు విభాగం అధిపతి డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాష పట్ల విద్యార్థులకు అవగాహన, స్పష్టత ఉండాలని, అప్పుడే ప్రతి ఒక్క విద్యార్థికి మాతృభాష పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో గుర్తింపు పొందటానికి మాతృభాష ఆవశ్యకత ఎంతో ఉంటుందని, ఆందుకోసం విద్యార్థులు నిరంతరం ప్రయత్నం



చేయాలని విద్యార్థులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు బిల్లరాజేందర్, ఎ.మనోజ్‌కుమార్, మధుబాబు, వెంకయ్య, గట్టయ్య, అంజయ్య, బోధనేతర సిబ్బంది అన్వేష్‌బాబు, లక్ష్మీనారాయణ, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ కార్యక్రమం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర శాఖ నిర్వహిస్తునటువంటి 11వేల శక్తి కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ సమావేశం సందర్భంగా పట్టణంలోని 6వ వార్డులో శక్తి కేంద్రం ఇంచార్జి పొంపట్టి ఆనంద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నాయకుడు శీలం వేణు మాట్లాడుతూ ప్రధాని మోడీ, దేశ ప్రజల కోసం 18గం.ల శ్రమిస్తున్నారాని భారతదేశానికి మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తున్నారాని తెలిపారు. గ్రామ పంచాయితీలకు కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాలలో ఎల్ఈడి లైట్లు, సిసిరోడ్డులు, రైతు నివేదికలు, వైకుంఠాదామాలు వలు అభివృద్ధి పనులు



కేంద్రం ప్రభుత్వం వల్ల జరుగుతున్నాయని కరోనా సమయంలో రేషన్ బియ్యం ప్రతి వ్యక్తికి 5 కిలోల చొప్పున రేషన్ బియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే రామగుండం ఎన్టిపిసి ద్వారా 8500కోట్లతో 4000మెగావాట్ల థర్మాల్ విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేశారాన్నారు. ప్రజా వైద్యం కోసం బిబినగర్‌లో ఎయిమ్స్ ఆసుపత్రిని ప్రారంభించారాని గత తొమ్మిది సం.లుగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశ, అవినీతి కుటుంబ పాలన సాగుతుందని సిఎం కెసిఆర్ నిరుద్యోగ భృతి హామీ చేసి యువతకు అన్యాయం చేస్తున్నారాని విమర్శించారు. 317 జీవో తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను చిన్నభిన్నం చేస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు సుఖేందర్‌గౌడ్, నియోజకవర్గ నాయకులు సురభి నవీన్, సుంకేటి విజయ్, గౌతమ్, మొగిలిపాక రాజయ్య, శ్రీనివాస్, శివసూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# చీడపీడలు, సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన సదస్సు



మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త : మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలో రైతు వేదికలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరిలో ఆశించు చీడపీడలు, సస్యరక్షణ చర్యల గురించి సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రమేష్ రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో మొగిపురుగు, అగ్గి తెగులు, జింకు దాతులోపం గమనించినట్లు తెలిపారు. వరిలో మొగిపురుగు నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 400గ్రా.లు ఎకరానికి లేదా క్లోరంత్రా నిలిప్రోల్ 60మిలీ ఒక ఎకరానికి పిచికారి చేసి నివారించుకోవాలని సూచించారు. అలాగే వరి అగ్గి తెగులు నివారణకు ట్రైకోజోల్‌లో 120గ్రా.లు ఒక ఎకరానికి లేదా ఐసో ప్రొతియో లిన్ 320 మిలీ ఒక ఎకరానికి పిచారి చేసుకోవాలన్నారు. అలాగే జింక్ దాతులోప నివారణకు జింక్ సల్ఫేట్ 400గ్రా.లు ఒక ఎకరానికి పిచికారి చేసుకుని నివారించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షాహిద్ ఆలీ, వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్, గ్రామ సర్పంచ్ పదం శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ భూమేశ్వర్, విట్టంపేట రైతు సమన్వయ కర్త చెదలి రాజం, రైతులు పాల్గొన్నారు.

## 18మంది దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు

రామగిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని పలుగ్రామాల్లోని మైనార్టీలు మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకొన్న దరఖాస్తు దారులకు అబ్దిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు మంగళవారం కార్యలయంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఇనుగాల రమేష్ నిర్వహించారు. అయితే మండలంలో మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు మొత్తం 18మంది మహిళలు దరఖాస్తులను చేసుకోగా మండలంకు కేవలం ఒక్క మహిళకు ఒక్క యూనిట్ మాత్రమే మంజూరు అయ్యింది. ఈక్రమంలో 18మంది మహిళ దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలను నిర్వహించి ఇంటర్వ్యూలకు హాజరైన దరఖాస్తు దారులను ఇంటర్వ్యూలను చేసిన మండల పరిషత్తు అభివృద్ధి అధికారి వివరాలను జిల్లా మైనార్టీ కార్పొరేషన్‌కి పంపిచడం జరుగుతుందని తెలిపారు. అక్కడి నుంచి ఎవరిని ఎంపిక చేస్తే వారికి మైనార్టీ కార్పొరేషన్ రుణం అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ ఇంటర్వ్యూల్లో ఏంపిఓ కాటం భాస్కర్, సూపరిడెంట్ సురేష్, తదితరులున్నారు.

## ఐఎన్‌టీయూసీ ప్లీనరీ సమావేశాలకు తరలిన ఆర్జీ3 నాయకులు

రామగిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఢీల్లీలో నేడు, రేపు రెండు రోజులు జరిగే ఐఎన్‌టీయూసీ ప్లీనరీ సమావేశాల్లో పాల్గోనేందుకు రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని నాయకులు మంగళవారం ఉదయం తరలి వెళ్లారు. వివరాల్లోకి వెళ్ళితే నేడు, రేపు రెండు రోజుల పాటు ఢీల్లీలో జరుగునున్న ఐఎన్‌టీయూసీ 33వ ప్లీనరీ సమావేశాలకు సెక్రటరీ జనరల్ ఆదేశాలతో రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని నాయకులు అధిక సంఖ్యాలో తరలివెల్లారు. తరలివెళ్లిన వారిలో సెంటల్ నాయకులు నరేంద్ర శ్రీనివాస్ రావు, సిహెచ్ మల్లయ్య, ఏరియా ఉపాధ్యక్షులు, సత్రం సమ్మయ్య, కర్ర రాజయ్య, సీనియర్ నాయకులు పివి గౌడ్, డి.మంగయ్య, రాళ్లబండి రవీందర్, వెంకటస్వామి, మండల కొమురయ్య, సందేల కుమార్, మద్ది రాజ్‌కుమార్ గౌడ్, సర్వాన్ నాయక్, మొగిలి తదితర నాయకులున్నారు.




## మెట్‌పల్లి పట్టణ, మండల, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుల నియమకం



మెట్‌పల్లి - ప్రభాతవార్త : కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడిగా ఎండి ముకీమ్, మెట్‌పల్లి మండల మైనార్టీ అధ్యక్షుడిగా ఉస్మాన్, ఇబ్రహీంపట్నం మండల మైనార్టీ అధ్యక్షుడిగా అదిల్‌లను నియమిస్తున్నట్లు తెలుపుతూ నియమక పత్రాలను మంగళవారం టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు నూతనంగా నియమకమైన ఎండి ముకీమ్, ఉస్మాన్, అదిల్‌లకు నియమక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన వారు మాట్లాడుతూ తాము కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు మన్సూర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తమ నియమకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా సోహెల్‌కి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అల్లూరి లక్ష్మణ్‌కుమార్, నిజామాబాద్ మాజీ ఎంపి మధుయాష్కీగౌడ్, టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావుకు, పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, అందె మారుతి, బెజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హఫీజ్, ఇల్లెందుల రాజు, సత్యనారాయణ, కోటగిరి వెంకటస్వామి, ఎండి అజారుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యే అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనలతో చేయకపోవడం బాధాకరం

**-బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి**



మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త : దళిత ఎమ్మెల్యే సాయన్న ఇటీవల మృతి చెందగా అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనలతో చేయకపోవడం బాధాకరమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతానికి చెందిన నాయకులు, సినీ పరిశ్రమకు చెందిన వారు మృతి చెందినప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ లాంఛనలతో అంత్య క్రియలు చేసినప్పుడు తెలంగాణాలో ఉన్నటువంటి దళిత ఎమ్మెల్యే సాయన్నకు ప్రభుత్వ లాంఛనలతో అంత్యక్రియలు ఎందుకు చేయలేదని ముఖ్యమంత్రిని నిలదీశారు. అగ్రవర్ణాలకు ఒక న్యాయం బలహీన వర్గాలకు మరొక న్యాయమా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. వెంటనే ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలని బిఎస్పి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు అలాగే ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో బిఎస్పి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభను విజయవంతం చేసినందుకు నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు గుజ్జరి ప్రకాష్, లక్ష్మణ్, గోపి, ప్రశాంత్, గంగాధర్, వెంకటేష్, నర్సయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం

**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో జనాభా పరంగా నగానికి పైగా ఉన్నటువంటి బీసీలకు తీరని అన్యాయం చేశారంటూ తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభాలో 54శాతం పైబడి ఉన్న బీసీలపై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తోందని, బీసీల బడ్జెట్‌ను తక్షణమే డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కార్పోరేషన్‌కి రూ. 5లక్షల 77వేల మంది సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా, నామమాత్రంగా అందులో 40 వేల మంది పైగా 50రూపాయాల ప్రతి ఒక్కరికీ రుణాలను మంజూరీ చేయాలని కోరారు. కులవృత్తులను ఆదుకునేందుకు బీసీలకు బీసీ బందును తక్షణమే అమలు చేయాలని, ప్రతి బీసీ విద్యార్థికీ ఉన్న విద్యాభ్యాసం కోసం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పెరిగిన నిత్యావసర ధరల ప్రకారం విద్యార్థులకు భోజన మెస్ చార్జీలను స్కాలంషిప్‌లను వెంటనే పెంచాలని అన్నారు. ఈ వార్షిక బడ్జెట్‌లో పూర్తిగా బీసీల వ్యతిరేక బడ్జెట్‌గా అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌పై



పునరాలోచన చేసి, బడుగు, బలహీన వర్గాల, విద్యార్థుల ఉన్నతికి దోహదపడేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, బీసీ యువజన సంఘం నాయకులు మిట్టపల్లి రమణ, బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, జంగిలి విజయ్, పోతుగంటి మారుతి, అల్లె జగదీశ్వర్, పోతని నితిన్, మురళి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాసాలో మెరిసిన విద్యార్థికి సన్మానం

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**

ఇటీవల వెలువడిన నేషనల్ ఏరోనాటికల్ అండ్ స్పెస్ అడ్మినిస్ట్రేషన్(నాసా) పరీక్షల్లో ప్రపంచ స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన ఎడ్మలా శ్రీహన్‌రెడ్డిని సర్పంచ్ భుక్యగోవింద్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క యువత శ్రీహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమ లింగారెడ్డి, నల్ల బాపురెడ్డి, గ్రామస్థులు ఎడ్మల సునీల్‌రెడ్డి, ముస్కెట్ సంజీవ్‌గౌడ్, సోమ నాగార్జున రెడ్డి, కొత్తూరి కిషోర్, ముత్యంరెడ్డి, సునావత్ రాజు, రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-బిజెపి నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్**

**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**

పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్యంరెడ్డి పర్యవేక్షణలో విద్యార్థిని విద్యార్థులకు 14, 16,18,20 ఏజ్‌ల గ్రూపు వారిగా రన్స్ జంప్ త్రోజ్ గేమ్స్‌లను మంగళవారం నిర్వహించగా ఇట్టి కార్యక్రమంను బిజెపి నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ మేరకు బిజెపి నాయకుడు నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని చదువు విజ్ఞానికి, ఉద్యోగానికి, మంచి భవిష్యత్‌కోసం ఉపయోగపడుతుంతో అలాగే దేశానికి ప్రతిష్ట, కీర్తి తేవడానికి క్రీడలతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఏలేటి ముత్యంరెడ్డి, వి.గంగాధర్, ఆల్ రౌండర్ గంగాధర్, అశోక్, కొమురయ్య, చక్రధర్, కార్తీక్, పిఇటిలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్‌కి పుస్తకాలు అందించిన డాక్టర్ దంపతులు



**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**

పట్టణంలోని గాయత్రి హాస్పిటల్ నిర్వాహకులు డా.సంధ్యారాణి, డా.సాగర్ పటేల్‌లు హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థకి రూ.5వేల విలువ గల పుస్తకాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డా.సాగర్ పటేల్ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ రీడర్స్ కొద్ది మంది నా వద్దకు వచ్చి చదువుకోవడానికి కొత్త పుస్తకాలు అవసరం ఉందని నా దృష్టికి తీసుకరాగానే హైదరాబాద్ నుండి పుస్తకాలు తెప్పించి వారికి అందజేశానని, మెట్‌పల్లి ప్రాంత యువత పోటీ పరీక్షలకు సిద్ధం అవడం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ ప్రైవేట్ గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. యువత సన్మార్గంలో నడిచేందుకు ముస్ముందు మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గుజ్జేటి శ్రీనివాస్, నరేందర్, ప్రవీణ్, శంకర్, వేణు, పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి స్థలం గుర్తించిన రెవెన్యూ అధికారులు

**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :**

మండలంలోని కొండ్రికర్ల గ్రామానికి మంజూరైన నూతన భవనాల నిర్మాణాలకు రెవెన్యూ అధికారులు స్థలం గుర్తించారు. మంగళవారం పాత గ్రామ పంచాయితీ కార్యాలయం స్థలంలోనే నూతన పంచాయితీ కార్యాలయం, హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణంకు సర్వే నెంబర్ 1151గల భూమిలోని 3గుంటలను గుర్తించి సర్పంచ్ ఆకుల రాజగంగు ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో పాలకవర్గం, గ్రామాభివృద్ధి కమిటి సమక్షంలో గుర్తించిన స్థలంకు సంబంధించిన వాంగ్మూలంను రెవెన్యూ ఆర్ఐ ఉమేష్ తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ నూతన భవనంకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.20లక్షలు, హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి నేషనల్ హెల్త్ మిషన్ నిధులను మంజూరు చేయించిన



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్‌కు, మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోడికి పంచాయితీ పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంట రాజేశ్వం యాదవ్, కార్యదర్శి హేమలత, పాలకవర్గం, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన సుందరాకాండ పారాయణం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం సుందరాకాండ పారాయణం ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీశివపార్వతుల కళ్యాణం, ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ పారాయణంలో పాల్గొన్న భక్తులకు పారాయణం బుక్‌లను మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్ గంటుక జ్ఞానేశ్వర్, మాజీ ధర్మకర్తలు గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్, సామల్ల గంగనర్సు, ఆలయ అర్చకులు ఉద్దంటి శ్యాంసుందర్, శ్రీధర్, శ్రీకాంత్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించడానికి బిజెపి నాయకుడి కృషి

**-పరామర్శ తెలిపి ఆర్థిక సాయం అందజేసిన వైనం**



**మల్లాపూర్ – ప్రభాతవార్త :**

మండలంలోని కొత్త దాంరాజ్‌పల్లి గ్రామానికి చెందిన సుంకె గణేష్ ఇటీవల కువైట్‌లో మృతి చెందగా మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించడానికి కృషి చేసిన బిజెపి నాయకుడు పూదరి నిశాంత్ కార్తికేయ , గంగుల మురళీధర్‌రెడ్డి, గల్ఫ్ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు గుగ్గిళ్ళ రవిగౌడ్‌లు మంగళవారం మృతదేహం ఇంటికి చేరగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు నిశాంత్ కార్తికేయ మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అంత్యక్రియలకు తన వంతు సాయంగా రూ.15వేలను ఆర్థిక సాయం అందజేశారు.

## వరిపొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణాధికారి

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**

మండలంలోని రేగుంట గ్రామంలో వరిపొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి సాయిప్రియ మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు వ్యవసాయ విస్తరణ అధికారి రైతులనుద్దేశించి మాట్లాడుతూ జింకు దాతులోపం వలన మొక్కలలో పై నుండి మూడు లేదా నాలుగు ఆకుల్లో మధ్య ఈనే పాలిపోతుందని ఎక్కువ లోపం ఉన్నప్పుడు ముదురాకు చివర్లలో తుప్పు మచ్చలు కనబడుతాయి. ఆకులు చిన్నవిగా పెలుసుగా మారుతాయని మొక్కలు గిడస భారీ పిలుకలు వేయవని దీని సవరణకు రబీ సీజన్‌లో అఖరి దుక్కిలో 20 కిలోల జింక సల్ఫేట్ వేయాలని పైరపై జింకులోపం కనిపించగానే లీటర్ నీటికి 2గ్రాముల జింక్ సల్ఫేట్ చొప్పున కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి వేయాలన్నారు. జింక్ సల్ఫేట్ ద్రావణంలో పురుగుల మందులు గాని తెగుళ్ళ మందులను గాని కలువరాదన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల జలంధర్, గంగారెడ్డి, నర్సయ్య, భీమ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా వికాసానికి అంకితమవుదాం: ఉద్యోగ భారతి

*జగిత్యాల,ప్రభాతవార్త :*
తెలుగు భాష వికాసానికి అంకితమవుదామని ఉద్యోగ భారతి తెలుగు భాష పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఉద్యోగ భారతి సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ భారతి తరవున తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తున్న 9 మందిని జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణారెడ్డి, హరి అశోక్‌కుమార్‌ల చేతుల మీదుగా సన్మానించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించి తెలుగు భాషకు పట్టం కట్టారని కొనియాడారు. భారత



రాజ్యాంగంలోని 350ఎ అధికరణం పిల్లలకు ప్రాథమిక స్థాయిలోను మాతృభాష మాధ్యమంలో బోధించడానికి కావలసిన సదుపాయాలు కల్పించవలసిందిగా రాష్ట్రాలకు సూచిస్తోందన్నారు. పాలనా వ్యవహారాలన్నీ తెలుగులోనే జరుగాలని, తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు విద్యా, ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, కోర్టు తీర్పులు, ఉత్తర్వులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యుత్తరాలు తెలుగు లోనే జరగాలని, మాతృభాష పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ భారతి రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, అంబుడ్స్ మెన్ జిల్లా అధికారి కృష్ణారెడ్డి, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, రెవెన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్, టిబిసి మహిళా జెఎసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి, ఉద్యోగ భారతి, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



*పెగడపల్లి - ప్రభాతవార్త :*
మండలంలోని దేవికొండ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని నంచర్ల సింగిల్‌విండో చైర్మన్ మంత్రి వేణు గోపాల్, సర్పంచ్ గొర్రె భాగ్యలక్ష్మీ ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ గ్రామ ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాజు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విజయమ్మ ఫౌండేషన్ ద్వారా 20 కుట్టు మిషన్ సెంటర్లు



*గోదావరిఖని, ప్రభాతవార్త.*
రామగుండం నియోజక వర్గంలోని పేద ముస్లింల కోసం విజయమ్మ ఫౌండేషన్ ద్వారా 20 కుట్టు మిషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక 49వ డివిజన్‌లో విజయమ్మ ఫౌండేషన్ వారి మహిళా సాధికారత కేంద్రంను కో ఆప్షన్ సభ్యురాలు తస్లీమా భాను ప్రారంభించారు. ముస్లిం పేద మహిళలకు స్వయం ఉపాధి కోసం విజయమ్మ ఫౌండేషన్ మహిళా సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ముస్లిం మహిళంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. ఈ కార్యక్రమంలో విజయమ్మ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం, సిద్దు, ట్రైనర్ మానస, ముస్లిం మహిళలున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



*పెద్దపల్లి, ప్రభాతవార్త.*
పెద్దపల్లి నియోజక వర్గంలో 146 మంది లబ్ధిదారులకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ ద్వారా 54,61,000 రూపాయల విలువజేసే చెక్కులను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్‌లు, పిఎసిఎస్ చైర్మన్‌లు, ఎఎంసి చైర్మన్‌లు, డైరెక్టర్లు, పట్టణ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ప్రతీ ఒక్కరికి వ్యాయామం తప్పనిసరి అవసరం



*పెద్దపల్లి, ప్రభాతవార్త.*
పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మున్సిపల్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ ప్రగతి సాధారణ నిధుల ద్వారా 13లక్షల రూపాయలతో నిర్మించిన వాకింగ్ ట్రాక్, కళాశాల ప్రహరీ గోడ పునర్నిర్మాణం, మూడు రివాల్వింగ్ గేట్లు, ఓపెన్ ఎయిర్ జిమ్‌ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం వాకింగ్ వచ్చే వారి కోసం పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎల్లమ్మ, గుండమ్మ చెరువు కట్ట వద్ద మినీ ట్యాంక్ బండ్, ఓపెన్ ఎయిర్ జిమ్‌లు ఏర్పాటు చేశామని, వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని, చైర్ పర్సన్ మమతా రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీష్, మున్సిపల్ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులున్నారు.

## జడ్పి చైర్మన్ పరామర్శ

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*
జూలపల్లి గ్రామంలో మాదాసు మల్లయ్య, మిడిదొడ్డి శ్రీనివాస్, ఇరుగురాల అఖిల ఇటీవల మరణించగా వారి కుటుంబాలను, కమాన్‌పూర్‌లో కాలు విరిగిన చెన్నూరి పోశాలును పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, వార్డు సభ్యుడు జంగపల్లి లక్ష్మణ్, నాయకులు బొల్లపల్లి లక్ష్మయ్య గౌడ్, అబ్బిడి సంతోష్ రెడ్డి, నీల రాజయ్య తదితరులున్నారు.

## ఇందిరకు ఘన నివాళి

*జగిత్యాల,ప్రభాతవార్త :*



ప్రముఖ రచయిత్రి, ఉపాధ్యాయులు బైరి ఇందిర మృతి సాహితీ రంగానికి తీరని లోటు అని ఆమె రచనలు ముందు తరాలకు ఆదర్శమని, ప్రకృతి, సామాజిక అంశాలపై సందించిన రచనలు ప్రశంసనీయమని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. మంగళవారం కళాశ్రీ సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిర సంతాప సమావేశంలో ఆమె చిత్రపటానికి సాహితీ వేత్తలు పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు మద్దెల సరోజన, అయిత అనిత, ఉజగిరి జమున, వంగ గీతారెడ్డి, లక్కారాజు శ్రీలక్ష్మి, ములస్థం లావణ్య, కల్లెపెల్లి సరళ, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డా. శ్యామ్ సుందర్, రుద్ర మాణిక్యం, మల్లారపు రాజు, మద్దెల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ 1జిఎం కార్యాలయం ముందు బిజెపి ధర్నా




*గోదావరిఖని, ప్రభాతవార్త.*
బొగ్గు గని కార్మికుల జెబిసిసిఐ 11వ వేతన తదుపరి సమావేశం వెంటనే ఏర్పాటుచేయాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో మహాధర్నాను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ బిఎంఎస్ నాయకుల పిలుపు మేరకు ఫిబ్రవరి 19న సమావేశాలు, బొగ్గు గనులపైన టికెట్లు, 21న జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించామని తెలిపారు. తక్షణమే కోల్ ఇండియా యాజమాన్యం, సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి జెబిసిసిఐ 11వ తదుపరి సమావేశాన్ని ఏర్పాటు చేసిన మెరుగైన ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల హరీన్, సాయవేణి సతీష్, మాదాసు రవీందర్, పెండం సత్యనారాయణ, బోడకుంట రాజేశం, తాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, పోతరాజు భాస్కర్, పెంచాల వెంకటస్వామి, సంగాని సాంబయ్య, నీలం శ్రీనివాస్ తదితరులున్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*
కమాన్‌పూర్ గ్రామానికి చెందిన చిప్పకుర్తి వర్ణలత చిన్న వయస్సులోనే భర్తను కోల్పోయింది. ఇద్దరు కుమార్తెలతో ఆమె జీవనం సాగిస్తుండగా, ఆమె పెద్ద కూతురు శివానీకి పెద్ద ప్రేగు, లివర్ వాపు సమస్యలతో బాధ పడుతూ ఆపరేషన్ ఖర్చుల కోసం హెల్పింగ్ హ్యాండ్స్‌ను సంప్రదించగా, సభ్యులందరూ కలిసి 75వేల రూపాయల జమా చేశారు. మంగళవారం కమాన్‌పూర్ ఎస్ఐ మస్తాన్ చేతుల మీదుగా హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ అందజేశారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి చిన్నారికి వైద్య ఖర్చుల కోసం సహాయం అందించాలని ఎస్ఐ మస్తాన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆసం శ్రీకాంత్, మల్యాల విజయ్, రెడ్డి చైతన్య, మేడగోని విజయ్, పంజా పోతుల కుమార్, పంజా సాయి రాం, బర్లసదానందం, వడ్లకొండతిరుపతి, ఆవునూరిశ్యాం తదితరులున్నారు.



## అక్రమంగా బొగ్గు తరలిస్తున్న లారీ పట్టివేత



*గోదావరిఖని, ప్రభాతవార్త.*
గోదావరిఖని సంజయ్ గాంధీనగర్ వద్ద రైల్వే వ్యాగన్ల నుంచి బొగ్గు తీసి లారీలో దొంగతనంగా లోడ్ చేస్తున్నారని, సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డికి అందించిన సమాచారం మేరకు సెక్యూరిటీ టీంను రంగంలోకి దింపి ఘటన స్థలం వద్దకు చేరుకొని అక్రమంగా లారీలో బొగ్గు లోడింగ్ చేసి ఉన్న లారీ (ఎపి 16 టిడబ్ల్యూ 7128) పట్టుకున్నారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించి కేసు పెట్టారు. చాకచక్యంగా పట్టుకున్న వారిని సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, సింగరేణి చీఫ్ సెక్యూరిటీ అధికారి అభినందించారు. ఈ దాడిలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఎసిటిఎస్ టీం చంద రఘు, నీలం రవి, జి. బాపూజీ తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

## తెలుగు భాష గొప్పతనం ఇతర దేశాల వారికి ఎక్కువ తెలుసు

మంథని - ప్రభాతవార్త



తెలుగు భాష గొప్పతనం మనదేశం కన్న ఇతర దేశాల్లో ఎక్కువ ప్రాధాన్యత సంతరించుకుందని కాచే మెడికల్, ఎడ్యుకేషన్ ఫౌండేషన్ యుఎస్ఏ వ్యవస్థాపకులు డాక్టర్ ఆశోక్ కాచే అన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక శివకిరణ్‌గార్డెన్స్‌లో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మన ఊరు మన కోచింగ్ సెంటర్లో పోటీపరీక్షలకు తయారవుతున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. మాతృభాషలో విద్యాభోధనలో విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకోసం ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు బాగా సిద్ధంకావాలని తప్పనిసరిగా ప్రభుత్వ ఉద్యోగం సాధించేవిధంగా ప్రయత్నించాలన్నారు. డాక్టర్ వరలక్ష్మి హరీష్ కాచే మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ప్రకటించటం గురించి దానిని విశేషాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు లక్ష్యాల సాధనకోసం పట్టుదలతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో శశిభూషణ్ కాచే, కౌన్సిలర్లు పెండ్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, దుద్దిళ్ల గణపతి, ఆజీంఖాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ఆశోక్ కాచే స్థానిక గురుకుల పాఠశాలను సందర్శించి విద్యాభోధన గురించి ప్రిన్స్‌పాల్, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.

## గొల్లపల్లి మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా సుధాకర్ నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని బిజిఎం చర్చినందు మంగళవారం మండల పాస్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా,ధర్మపురి నియోజకవర్గ పాస్టర్లు హాజరైనారు.ఈ సందర్భంగా చందుపాల్,నతానియేల్ పాస్టర్లు మాట్లాడుతూ జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గ పాస్టర్లు అందరూ ఐక్యమత్యంగా ఉండాలని,క్రైస్తవుల సమస్యలను పరిష్కరించడానికి కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు.ఆధ్యాత్మికంగా ఎదగడానికి సేవకుల ఐక్యమత్యం ఎంతో అవసరమని తెలిపారు.అనంతరం గొల్లపల్లి మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షునిగా పాస్టర్ ముత్తమల్ల సుధాకర్‌ను,ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ బర్నబాస్‌ను,గౌరవ అధ్యక్షునిగా పాస్టర్ గడుగు సత్యానందంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కొడిపెల్లి ప్రకాష్, యోనా, సైమాన్, బెన్నీ, జాన్‌వెస్లీ, డేవిడ్‌రాజ్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈత చెట్లకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామగీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో ఈత చెట్లనాటి వాటిని పెంచుకోవడానికి స్థలం కేటాయించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే,మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గౌడ సంఘ సభ్యులతో కలిసి కలెక్టర్‌కు సమస్యను వివరించి వారికి ప్రభుత్వం స్థలం మంజూరుకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణగౌడ్,నాయకులు అంకం సతీష్,గిద్దె రాజు,దనేశ్వరరావు,గౌడ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్కపెల్లి రాజరాజేశ్వరుడి హుండీ ఆదాయం 1.98 లక్షలు

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ అక్కపెల్లి రాజరాజేశ్వరస్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించగా రూ. 1,98,974 సమకూరింది. అలాగే మిశ్రమ బంగారం 6 గ్రాములు, మిశ్రమ వెండి 730 గ్రాములు సమకూరాయి. ఇటీవల జరిగిన శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు ఆలయాన్ని దర్శించుకుని కట్న కానుకలు సమర్పించారు. కాగా మంగళవారం ఉదయం నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవాదాయశాఖ జగిత్యాల ఇన్స్‌పెక్టర్ రవికిషన్, అక్కపెల్లి రాజరాజేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం ముందు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి నిరసన

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానం ముందు గత కొన్ని సంవత్సరాలుగా ఔట్‌సోర్సింగ్‌గా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగి గంగాధర్ మంగళవారం తనను కాంట్రాక్టు ఉద్యోగిగా నియమించకపోవడం పట్ల మంగళవారం రాత్రి నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తాను దేవస్థానంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పదిహేను సంవత్సరాల నుండి పనిచేస్తున్నానని, ఇటీవల నలుగురు తాత్కాలిక ఉద్యోగులను కాంట్రాక్టు ఉద్యోగులుగా నియమించారని, వారందరూ తనకంటే జూనియర్లేనని, తనకన్నా జూనియర్లను కాంట్రాక్టు ఉద్యోగులుగా నియమించి తనను మాత్రం నియమించలేదని తనకు అన్యాయం జరిగిందని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు.



## ఈ శ్రమ్ కార్డును వినియోగించుకోవాలి

**- తోట ధర్మేందర్**

ముస్తాబాద్, ప్రభాతవార్త :




అసంఘటిత రంగ కార్మికులకు ఈ శ్రమ్ కార్డు వరంలాంటిదని ప్రజలకు సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి రూపకల్పనకై ఈ శ్రమ్ కార్డు తప్పనిసరి అని బీఎంఎస్ జిల్లా కన్వీనర్ తోట ధర్మేందర్ అన్నారు. ముస్తాబాద్ మండలంలో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఈ శ్రమ్ కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఈ కార్డు పొందడం ద్వారా కార్మికులకు కలిగే లాభాలను వివరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక సంక్షేమ అభివృద్ధి పథకాలకు అర్హులవుతారని అదేవిధంగా సంవత్సరకాలం పాటు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద ప్రమాదవశాత్తూ మరణిస్తే రెండు లక్షలు శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు భీమా వర్తిస్తుందని తోట ధర్మేందర్ తెలిపారు. 16 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలలోపు ఉన్నవారు అందరూ ఈశ్రమ్ కార్డు తీసుకోవడానికి అర్హులు కావున కార్మికులందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు ముచ్చర్ల నరేష్, ఎదునూరి కిషన్, ఎదునూరి శ్రీనివాస్, మీసా శంకర్ సుతారి మల్లేశం జంగం శివ కృష్ణ, ఎల్ల దేవయ్య, కుడుదల సాయి, ఎల్ల దేవయ్య, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పందులను తరలించాలని మున్సిపల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని వెంటనే స్పందించి పందులను తరలించాలని 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ కె. సమ్మయ్య కు ఫిర్యాదు చేశారు. ప్రతి నిత్యం పందులు 6వ వార్డులో సంచరిస్తూ చిన్న పిల్లలను గాయపరుస్తున్నాయని ఆయన తెలిపారు. వార్డులో పందులు విసర్జించిన వ్యర్థాల

## నిలకడ లేని పత్తి ధరలు

## -- గరిష్ట పత్తి ధర రూ. 7700

జమ్మికుంట, ప్రభాత వార్త:

అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చు తగ్గుల ప్రభావం వల్ల పత్తి ధరలు నిలకడగా ఉండలేకపోతున్నాయి. నిలకడ లేని పత్తి ధరలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తిని అమ్ముకోవాలో లేక నిలువ చేసుకోవాలో అర్థం కానీ పరిస్థితిలో రైతులు అయోమయానికి గురి అవుతున్నారు. జమ్మికుంట మార్కెట్‌లో మంగళవారం పత్తి గరిష్ట ధర రూ. 7700 పలికింది. మార్కెట్ యార్డుకు 124 వాహనాలలో రైతులు 1844 క్వింటాళ్ళ విడి పత్తిని మార్కెట్ కు తీసుకురాగా గరిష్ట ధర రూ. 7700, మోడల్ ధర రూ. 7500, కనిష్ట ధర రూ. 7000 పలికింది. 22 మంది రైతులు 40 క్వింటాళ్ళ గోనె సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. గోనెసంచుల్లో తీసుకువచ్చిన పత్తికి గరిష్ట ధర రూ. 7300, మోడల్ ధర రూ. 7000, కనిష్ట ధర రూ. 6300 లు చెల్లించి ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర రూ. 7700, కనిష్ట ధర రూ. 6300 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్, రైతులకు సూచించారు. తో దుర్వాసన వెలరేగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆయన తెలిపారు. మున్సిపల్ కమీషనర్ వెంటనే స్పందించి ఇక్కడ పందులు సంచరించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని పందుల బారి నుండి 6వ వార్డు ప్రజలను కాపాడాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కార్మికులందరు ఈ శ్రమ్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కార్మికులందరు ఈ శ్రమ్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని లేబర్ డిప్యూటీ కమిషనర్ కరీంనగర్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం ఈ శ్రమ్ కార్డుల అవగాహన సదస్సు కార్యక్రమం సిరిసిల్ల వస్త్ర వ్యాపార సంఘంలో నిర్వహించారు. ముఖ్య అతిథిలు డిప్యూటీ లేబర్ కమిషనర్ కరీంనగర్ రమేష్ హాజర్యయరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అఫ్ లేబర్ జగిత్యాల రాజేశ్వరమ్మ, సిరిసిల్ల మహ్మద్ రఫీ, జూనియర్ అసిస్టెంట్ రాంచంద్రం, మహేష్, కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ, గోలి ప్రకాష్, పోచమ్మ దేవలయం కమిటి దర్మకర్త కూర శ్రీధర్, కోడం రమణ, ఎల్లారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుమతి పిల్లల కథల పుస్తకం అవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బాలల కథల పఠనం ద్వారా బాలల్లో ఆత్మ విశ్వసంతో పాటు మానసిక వికాసం, విజ్ఞానం పెంపొందుతాయిని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయరఘునందన్ అన్నారు. బహుమతి పిల్లల కథల పుస్తకాలను జూనియర్ కళాశాలలలో ప్రిన్సిపల్ విజయరఘునందన్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాతో పాటు వ్యాయామం, క్రీడాలు సాంస్కృతిక అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. విష్ణు శర్మ పంచతంత్ర కథలు ,అమ్మమ్మల తాతయ్యాలు చెప్పిన కథలు విన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసరవేణి పరుశురాం, మేఘ శ్యామ్, రాజయ్య, అరుందతి, సురేష్, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కేసీఆర్ ప్రభుత్వం

-జమ్మికుంట, ప్రభాత వార్త:

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను సిఎం కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని హుజురాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో ప్రజా గోస – బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా కార్యదర్శి చెన్నమాధవాని నరసింహ రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ..... తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. గ్రామాలల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని వివరించారు. ప్రతి కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ..... ఇంటింటికి నల్ల నీళ్ళ ఇస్తామని చెప్పి ఇయ్యలేని కేసీఆర్ సర్కార్ గ్రామాలల్లో 50 మంది కొక్క బెల్టు షాపులను మాత్రం ఏర్పాటు చేసిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ అప్ప మధు యాదవ్, మోడల్ రాజు, కైలాస కోటి గణేష్, 9వ బూత్ అధ్యక్షులు, పలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, రంగపేట వడ్డెర కాలనీ గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించి, రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి, రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోల జమునశ్రీనివాస్, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ నరసింహారెడ్డి, వైస్ ఎంపిపి సొల్లు సురేందర్, ఎంపిటిసి మమత, విలేజ్ ప్రెసిడెంట్ మద్రికంటి మల్లేషం, సర్పంచ్ వెంకటేష్, లక్ష్మి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాపిరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్, తిరుపతి, సీనియర్ లీడర్ సాంబరి గంగాధరి, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్,మోతె,జగిత్యాల కల్లు గీతా పారిశ్రామిక

### నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే సంజయ్,

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని మోతె రోడ్డు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తిమ్మాపూర్, మోతె కల్లు, జగిత్యాల పట్టణ గీతా పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల కల్లుగీత పారిశ్రామిక గౌడ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం గతంలో రూ.20 లక్షలు, దానికి అదనంగా మరో రూ.10 లక్షలు కేటాయించామని అన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి రూ.10 లక్షలు కేటాయించామని తెలిపారు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ హాయంలో జగిత్యాల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, రోడ్ల వెడల్పు, డివైడర్లు, పార్కులు, అన్ని కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జగిత్యాల చింతకుంట, మోతె రోడ్డు స్మశాన వాటికలను అధునాతనంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే జగిత్యాల మాస్టర్ ప్లాన్ అమలు కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కోర్టు పిపి మల్లేషంగౌడ్, అధ్యక్షులు కొత్తకొండ గంగాధర్‌గౌడ్, బుర్ర శ్రీధర్‌గౌడ్, నేరెళ్ల మల్లేషంగౌడ్ ఉన్నారు.

## తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో నేడు ధర్నా

పెద్దపల్లి జిల్లా బ్యూరో - ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పోరేషన్ మేయర్ బంగి అనిల్‌కుమార్‌పై అవిశ్వాసం పెట్టి పదవినుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ నేడు బుధవారం తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది గొర్రె రమేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు నిర్వహించే ఈ ధర్నాలో రామగుండం ప్రాంత ప్రజలు, కార్మికులు, విద్యార్థులు, మహిళాసంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మేయర్ అనిల్‌కుమార్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని ఇతని పాలనలో మరింత అవినీతి జరుగకుండా కార్పోరేటర్లు అవిశ్వాసం పెట్టి తీసేయాలని ఆయన కోరారు. తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నాను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## రవీంద్ర ప్లే స్కూల్లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని రవీంద్ర ప్లే స్కూల్లో మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు మన పుట్టుకకు మూలమైనటువంటి అమ్మను గుర్తు చేస్తూ అమ్మ ఆకృతిలో కూర్చుని తెలుగు భాష దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సుమన్‌రావు, డైరెక్టర్స్ బి.శ్రీధర్‌రావు, బి.హరి చరణ్‌రావు, కె.కిషన్, జె.మౌనికలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి-పారిశుద్ధ్యంపై శిక్షణ కార్యక్రమం

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున పల్లె ప్రగతి పారిశుద్ధ్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జెడ్పిటిసి బాదినేని రాజేందర్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి పారిశుద్ధ్యం కార్యక్రమం విజయవంతం చేయాలని ఇట్టి శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ముఖ్య భూమిక పోషించాలని తెలిపారు. మరుగుదొడ్ల సుస్థిర వాడకం చెత్త సక్రమంగా నిర్వహణ మురికి నీటి నిర్వహణపై బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో తిరుపతి, ఎంపివో అబ్బుల్ మియా, శిక్షణ అధికారులు, అన్ని గ్రామాల సర్పం చులు, ఎంపిట °సిలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

ఈ నెల 24న కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ దాసరి రాయలింగు తెలిపారు. మంగళవారం ప్రమాణ స్వీకార ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ బోర్లకుంట వెంకటేష్, జడ్పి చైర్మన్ పుట్ట మధూలు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, ఎంపిటిసి బోనాల వెంకటస్వామి, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు కిషన్ రెడ్డి, నాయకులు ఇనగంటి రామారావు, బాద్దవు మల్లేష్, రాసకొండ రవి, నీలి రాజయ్య, అనవేన వేణు, నడిగొట్టు సంపత్‌లతోపాటు తదితరులున్నారు

# పైశాచిక ఆనందం పొందుతున్న రామగుండం ఎమ్మెల్యే





### - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
### - జోరుగా సాగుతున్న మక్కాన్‌సింగ్ పాదయాత్ర

**గోదావరిఖని, ప్రభాతవార్త:** హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రకు రామగుండం ప్రజల నుంచి వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక తన అనుచరులతో పిచ్చి కూతలు కూయిస్తూ, పిచ్చి రాతలతో కూడిన కరపత్రాలను పంచుతూ రామగుండం ఎమ్మెల్యే పైశాచిక ఆనందం పొందుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర గత 15 రోజులుగా ఈ ప్రాంతంలో జోరుగా కొనసాగుతుంది. ఈ మేరకు మంగళవారం రామగుండం కార్పొరేషన్ 43వ డివిజన్‌లో కాంగ్రెస్ బిసి సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్ ఆధ్వర్యంలో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఇంటింటికి తిరుగుతూ, ప్రతీ ఒక్కరిని అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి రామగుండం శాసన సభ్యుడు ఎన్నిక వేళ ఇచ్చిన హామీలను మరిచి, ఒక నియంత పాలన కొనసాగిస్తున్నాడని, ప్రభుత్వ పరంగా ఇచ్చే సంక్షేమ పథకాలను కేవలం వారి అనుచరులకే అక్రమంగా కేటాయిస్తూ రాబోయే ఎన్నికల కోసం ఆర్థిక వనరులను వెనకేసుకుంటున్నాడని దుయ్యబట్టారు. అదేవిధంగా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకొని, వాటి పరిష్కారం కొరకే చేపట్టిన ఈ పాదయాత్రకు వస్తున్న ఆదరణను ఎమ్మెల్యే జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని, సరైన సమయంలో వారికి బుద్ధి చెప్పేనందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు బొంతల రాజేష్, మాదరబోయిన రవి కుమార్, ఎండి.ముస్తాఫా, మహాంకాళి స్వామి, గాదం విజయానంద్, చుక్కల శ్రీనివాస్, పాతపల్లి రవి, బొమ్మక రాజేష్, తాళ్లపల్లి యుగేంధర్, మైనారిటీ అధ్యక్షులు నజీమోద్దిన్, పెండ్యాల మహేష్, గట్ల శారద, సొల్లు రామస్వామి, చందు, యాకుబ్, ఆడేపు దశరథం, అడప సాయి కిరణ్, బొంతల లచ్చన్న, గడ్డం శేఖర్, బూర్ల శ్రీనివాస్, యాద వెంకట రమణ, తిరుపతి రెడ్డి, సొన్నాయిల లింగయ్య, కీర్తి నాగరాజు తదితరులున్నారు.

# కల్వకుంట్ల కుటుంబ పాలనను గద్దె దింపాలి

### - బిజెపి రాష్ట్ర నాయకులు కౌశిక హరి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబ పాలనను గద్దె దింపాలని బిజెపి రాష్ట్ర నాయకులు కౌశిక హరి పిలుపునిచ్చారు. ప్రజాగోస-బిజెపి భరోసాలో భాగంగా రామగుండం 44వ డివిజన్ బూత్ నెంబర్ 160, 166, 167, 170, 171లలో బిజెపి సీనియర్ నాయకులు కోమల మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం రమేష్ నగర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, బెల్లంపల్లి పాలక్ కౌశిక హరి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలనతో ప్రజలను ఇటు, పాలన యంత్రాంగాన్ని తమ చేతుల్లో పెట్టుకొని నిరుద్యోగ యువతీ, యువకులకు, దళితులకు, కార్మికులకు ఎటువంటి సహాయం చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి దేశాన్ని అభివృద్ధి దశలో పయనం చేస్తూ ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు మోడీ పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల నుంచి నియంతృత్వ కెసిఆర్ పాలనలో తెలంగాణ అప్పుల పాలు చేసి ప్రజలపై భారం వేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన ఆనరు. బిజెపి అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్, అయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ పేరుతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు, నిరుద్యోగ యువతకు మేక్ ఇన్ ఇండియాలతో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రపంచంలో భారత దేశం సత్తా చాటే విధంగా పని చేస్తుందని



అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రజాగోస,బిజెపి భరోసా పేరుతో చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు పాలు పంచుకోవాలని, రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మహావాది రామన్న, కాజిపేట శివాజీ, మామిడి రాజేష్, పున్నం శశి, గోపగోని నవీన్ గౌడ్, శంకర్, బొబ్బెర తిరుపతి, గడమల్ల విజయ్, గడమల్ల వినయ్, ఐత పవన్, సడబోయిన రాజు, పార్వతీ గట్టయ్య, వేణు, మల్లికార్జున్ తదితరులున్నారు.

# అక్రమ లేవుట్ల పై అధికారుల కొరడా

### - కొలనూర్‌లో అనుమతులు లేని వెంచర్లను కూల్చివేత
### - వెంచర్ల ప్రహారీ గోడ, గేట్‌ను తొలగింపు

**కోనరావుపేట,ప్రభావార్త:** కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో అక్రమంగా వెలసిన లే అవుట్‌లను అధికారులు కూల్చివేశారు. గ్రామంలో కొద్ది రోజుల క్రితం జిల్లా కంట్రి టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా వెంచర్‌ను ఏర్పాటు చేశారు. ఈ విషయమై స్థానికులు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన అధికారులు మంగళవారం జేసీబీ సహాయంతో వెంచర్ ప్రహారీ గోడ, గేట్‌ను కూల్చివేశారు. గతంలో అక్రమ లేవుట్ నిర్వహకులకు నోటీస్‌లు జారీ చేసినప్పటికి ఎలాంటి మార్పు రాలేదు. దీంతో అనుమతులు పొందలేకపోవడంతో పాలకవర్గం, అధికారులు అక్రమంగా వెలిసిన లే అవుట్ పై చర్యలు తీసుకున్నారు.



# ఎల్‌ఎండీ ఠాణాను తనిఖీ చేసిన సిపి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ పోలీస్ స్టేషన్‌ను సిపి సుబ్బారాయుడు మంగళవారం తనిఖీ చేశారు. సిపిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఠాణాకు వచ్చిన సిపికి సిఐ పర్శ రమేష్, ఎస్ఐ ప్రమోద్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం సిసి సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. 5 ఎస్ ప్రోగ్రాంలో భాగంగా పోలీస్ స్టేషన్ల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోని ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయాలని సూచించారు. సిసి కెమెరాలను వెంటనే మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు. నేరాల చేధన, నియంత్రణలో కీలకపాత్ర పోషించే సిసి కెమెరాల పనితీరును ప్రతిరోజు పరిశీలించామని తెలిపారు. ఎక్కువ శాతం కళాశాలలు ఈ ప్రాంతంలో ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. గంజాయి, ఇతర రకాల మత్తు పదార్థలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.




### వసతి గృహాల్లోని విద్యార్థుల పట్ల
# ప్రభుత్వ నిర్లక్ష్యం



**ధర్మపురి, ప్రభాతవార్త :** ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు.ధర్మపురి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో గల గురుకుల బాలికల వసతి గృహంలో భోజనం సరిగా వండడం లేదని విద్యార్థులు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు చేసిన 20 మంది విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ తీవ్రంగా కొట్టారని, ఇంతవరకు కొట్టిన వారిపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనికి సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మౌనంగా ఉండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ కేవలం ధర్మపురి నియోజకవర్గానికి మాత్రమే మంత్రి కాదని రాష్ట్రానికి మంత్రిగా ఉన్నారని, వసతి గృహాల్లో గల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను దండించి నాలుగు రోజులైనప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించి ధర్మపురిలో క్రికెట్ టోర్నీపై ఆసక్తి చూపడం ఎంతవరకు సమంజసమని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన మనువడు ఇంట్లో ఏ బియ్యంతో వండిన భోజనం తింటే వసతి గృహాల్లోని విద్యార్థులు సైతం అలాంటి బియ్యంతో వండిన భోజనాన్నే తింటారని ప్రకటించగా, ముఖ్యమంత్రి చెప్పినట్టుగా ఏ వసతి గృహంలో సైతం నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విమర్శించారు. అవసరమైతే సంక్షేమ వసతి గృహాలను సందర్శించి ప్రత్యక్షంగా చూద్దామని అందుకు మంత్రి సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, సింహరాజు ప్రసాద్, సీపతి సత్యనారాయణ, అప్పం తిరుపతి, ఆశెట్టి శ్రీనివాస్, సుముక్, తదితరులు పాల్గొన్నారు.

### మార్చి I నుంచి స్ట్రీట్ కార్నర్
# మీటింగ్స్ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మార్చి 1 నుంచి నియోజక వర్గంలోని అన్ని శక్తి కేంద్రాలలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి చెప్పారు. జిల్లా కేంద్రంలోని స్థానిక హనుమాన్‌నగర్‌లోని నివాసంలో అసెంబ్లీ కన్వీన ర్ పినింటి రాజు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రానున్న రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకు రావడం కోసం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అలాగే రైతులు ఎదుర్కొంటున్న కరెంట్ కష్టాలపై ఈ నెల 25న రైతుల పక్షాన జిల్లా కేంద్రంఓలని ఎస్సీ ఆఫీసు ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ నెల 28న ధర్మారం మండల పరిధిలోని కమ్మర్ ఖాన్ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణకు రాజ్య సభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా వస్తున్నారని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మీసా అర్జున్ రావు, లింగా రెడ్డి, కేశవ రావు, రాంసింగ్, కొంతం శ్రీనివాస్ రెడ్డి, పర్శ సమ్మయ్య, పల్లె సదానందం, వెల్లంపల్లి శ్రీనివాస్, శివంగారి సతీష్, ఎండి.ఫహీం, తూడి రవీందర్, జ్యోతిబసు, జంగ శ్రీనివాస్ రెడ్డి, శనిగరపు రమేష్, కొమ్ము తిరుపతి, అల్లెంకి రాజు, నారాయణ స్వామి, వేణు తదితరులున్నారు.



# రాజకీయంతో సంబంధం లేకుండా నిస్వార్థంగా వైద్య సేవలు





## - మెగా వైద్య శిబిరంలో డాక్టర్ చెన్నమనేని వికాస్

**చందుర్తి, ప్రభాతవార్త :** రాజకీయాలతో సంబంధం లేకుండా నిస్వార్థ సేవతో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని, కొంతమంది కావాలనే తమపై ఆరోపణలు చేస్తున్నారని ఎవరెన్ని ఆరోపణలు చేసిన మా అభివృద్ధి ఆగదని ప్రతిమ ఫౌండేషన్ అధినేత డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం గ్రామాల్లోని ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో 663 మందికి ఉచిత వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డాక్టర్ దవాఖాన మీ దర్వాజా దగ్గరకు వచ్చి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలి అంటే మంచి అలవాట్లు, మంచి ఆలోచనలు, మంచి ఆహారం, ఈ మూడు చాలా ముఖ్యమన్నారు. పల్లెల్లో చాలా మంది మద్యపానం, ధూమపానం, అంబర్ వంటి చెడు అలవాట్ల వల్ల క్యాన్సర్ బారినపడుతున్నారన్నారు. పల్లెల్లో చాలామంది ఇలాంటి వ్యాధులకు ఎక్కువ గురవుతున్నారు, ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స అందించాలన్నారు. అందరి భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, కరోనా వంటి విపత్కర సమయంలో రైతులు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. దేశానికి అన్నం పెట్టిన రైతన్నలకు అండగా ప్రతిమ ఫౌండేషన్ నిలుస్తుందని, ఇది వరకే చందుర్తి మండల కేంద్రానికి ఉచిత అంబులెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే కాకుండా మహిళ సాధికారత కొరకై ప్రతిమ ఔండేషన్ పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతిమ ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్లు, స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. యువత కోసం ప్రతిమ ఫౌండేషన్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఈ క్యాంపులో 663 మంది ఓపి చూడగా సాధారణ జబ్బులు, రక్త పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష(మమ్మోగ్రఫీ), గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, ఎక్స్‌రే పరీక్షలు ఉచితంగా నిర్వహించి 326 మందికి పలు రకాల వైద్య పరీక్షలు ఆరోగ్య రథం ద్వారా అందించడం జరిగింది. తదుపరి వైద్య పరీక్షల కోసం 43 మందిని ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అనంతరం డాక్టర్ చెన్నమనేని వికాస్-డాక్టర్ దీప నర్సింగాపూర్ గ్రామంలోని మహిళలకు, యువతులకు, పాఠశాల విద్యార్థినులకు ఉచిత సానిటరీ ప్యాడ్స్ మూడు నెలలకు సరిపడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ అంచె సుమ-శ్రీహరిరెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, చందుర్తి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, నాయకులు చింతకుంట గంగాధర్, పెరుక గంగరాజు, చింతకుంట సాగర్, శ్రీనివాస్, పెరుక రంజిత్, పూడూరి జీవన్, నక్క గంగాధర్, జగిత్యాల రాజు, వేణు, వేణు మహేష్, రాజు, భూపతి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, గ్రామ యువకులు, ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ రక్షణ పరికరాలతో విధులు నిర్వహించాలి : డిఎంఎస్ ఎలక్ట్రికల్



**రామగిరి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే ఎలక్ట్రికల్ ఉద్యోగులు ప్రతి క్షణం రక్షణ పరాకరాలను వినియోగించి మాత్రమే విధులను నిర్వహించాలని డిఎంఎస్ ఎలక్ట్రికల్ బిశ్వనాథ్ బెహరా అన్నారు. మంగళవారం మండలంలోని సింగరేణి సంస్థ ఏఎల్‌పి ఏరియాలో పర్యటించారు. ఈసందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లుతో కలిసి గని ఆవరణలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌ల్లను, అందులో పనిచేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లను, ఎర్త్ ఫిట్ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం గనిలోకి దిగిన ఆయన గనిలో వినియోగంలో ఉన్న వివిధ విద్యుత్ పరికరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈసమావేశంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు నిరంతరంగా చేపడుతున్న వివిధ రక్షణ చర్యలను ఏఎల్‌పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లు డిఎంఎస్ ఎలక్ట్రికల్ బిశ్వనాథ్ బెహరాకి తెలిపారు. తదనంతరం డిఎంఎస్ ఎలక్ట్రికల్ మాట్లాడుతూ సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కొరకు వినియోగిస్తున్న విద్యుత్ పరికరాలను మెయింటనెన్స్ నిర్వహించే క్రమంలో రక్షణ పరికరాల వినియోగించి మాత్రమే సంబంధిత ఎలక్ట్రికల్ ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. అదే విధంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన తుగు జాగ్రత్తలను క్రమంలో చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అప్పుడే విద్యుత్ ప్రమాదాలను అరికట్టగలమన్నారు. ఈకార్యక్రమంలో ఏరియా ఇంజనీరు సీతారామం, ఏఎల్‌పి ఎస్ఓటూ జీయం డి.భైద్య, ఏరియా రక్షణధికారి సిహెచ్ వెంకటరమణ, ఏరియా వర్క్‌షాపు డిజీయం ఎర్రన్న, ప్రాజెక్టు ఇంజనీరు టి.రాఘురాం, ఎస్ఓఎమ్ జనార్ధన్, తదితర అధికారులు, తదితర ఎలక్ట్రికల్ ఎద్యోగులున్నారు.

# అలవెన్స్,సంక్షేమ అంశాలపై సమావేశం నిర్వహించాలని బిఎంఎస్ ధర్నా

**రామగిరి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** 11వ వేజ్ బోర్డు సమావేశంలో జరిగిన వేతన సవరణలో భాగంగా 9వ సమావేశంను తక్షణమే నిర్వహించి తదితర అలవెన్స్, సంక్షేమ, చార్టర్ ఆన్ డిమాండ్లపై చర్చించాలని ఆర్జీ3 ఏరియా బిఎంఎస్ ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే ఏబిఎంకెఎస్-బిఎంఎస్, అధ్యక్షులు యాదిగిరి సత్తయ్య ఆదేశాలతో మంగళవారం సాయంత్రం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ కార్యయలం ముందు ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ధర్నాను నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కార్యకర్తలు 11వ వేతన ఒప్పంద సమావేశంలో భాగంగా జరిగిన సవరణలోని అంశాలను ఒప్పందం చేయడంకు నిర్వహించే 9వ, సమావేశంను వేంటనే నిర్వహించకుండా కోల్‌ఇండియా, సింగరేణిలు జాప్యం చేస్తోందని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈక్రమంలో ఆర్జీ3 ఏరియా బిఎంఎస్ ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ మాట్లాడుతూ యాదగిరి సత్తయ్య, కోల్ ఇండియా ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి చేసిన కృషితో 11వ వేజ్ బోర్డు సమావేశంలో 19శాతం వేతన పెరుగుదల సాధించడం జరిగిందన్నారు. ఈక్రమంలో మిగిలిన 9వ సమావేశంను ఏర్పాటు చేసి తదితర అలవెన్స్‌లు నైట్‌షిఫ్టుల, అండర్‌గ్రౌడ్‌ల, ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ, తదితర కార్మికుల బెన్‌ఫిట్స్, ఇంక్రిమెంట్స్, సామాజిక భద్రతలపై చర్చించి చార్టర్ ఆఫ్ డిమాండ్‌లను నిర్ణయించాల్సి ఉందన్నారు. ఈక్రమంలో సమావేశంను వేంటనే నిర్వహించి పూర్తి స్థాయిలో చార్టర్ ఆన్ డిమాండ్లపై చర్చించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంపడిగే రఘుపతి, ఏఎల్‌పి ఎస్ఓటూ జీయం డి.భైద్యలకు విన్నతి పత్రాలను అందించారు. ఈధర్నాలో కోశాధికారి వేణుగోపాల్‌రావు, కార్యదర్శి మామిడి స్వామి, సహాయ కార్యదర్శి అనుపమ రమేష్, బీజేపి సీనియర్ నాయకుల మూల్మురి శ్రీనివాస్, నాగేష్, అశోక్, కిషన్, ప్రసాద్, సురేష్, తదితరులు అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.




# వేతనాలకు,పెన్షనర్లకు 6 శాతం వడ్డీ చెల్లించండి : హైకోర్టు



**జగిత్యాల,ప్రభాతవార్త :** కోవిడ్ సమయంలో వాయిదా వేసిన జీతాలు,పెన్షన్ల మొత్తానికి 6 శాతం వడ్డీ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి అశోక్ కుమార్ ఉద్యోగుల,పెన్షనర్స్ సమాచారం కోసం తెలిపారు.కోవిడ్ సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 50 శాతం కోత విధిస్తూ మార్చి 30న ఇచ్చిన జివో నెంబర్ 27ను సవాలు చేస్తూ ప్రజా ప్రయోజన వ్యాజ్యంతో పాటు పలు పిటిషన్లు ఉద్యోగుల,పెన్షనర్ల ప్రతినిధుల తరపున దాఖలయ్యాయి.వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్,జస్టిస్ ఎం.తుకారాంజీ లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ,మూడు నెలల పాటు 50 శాతం వేతనాలు,పెన్షన్లు నిలిపి వేయడంతో వారు ఇబ్బందులు పడ్డారని,ఆ మూడు నెలల వేతనాన్ని కూడా ఒకే సారి చెల్లించలేదని,వాటిని కూడా విడతల వారిగా చెల్లించాలని వాధించారు.ఎపిలో కూడా వేతనాలు వాయిదా వేయడంతో 12 శాతం డిమాండ్ చేయగా 6 శాతం వడ్డీ చెల్లించాలంటూ ఎపి వర్సెస్ డి.లక్ష్మి కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందన్నారు.వాదనలు విన్న ధర్మాసనం,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తెలంగాణలో కూడా వాయిదా వేసిన జీతం,పెన్షన్ల మొత్తానికి 6 శాతం వడ్డీ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వంను హైకోర్టు ఆదేశించిందని ఉద్యోగుల,పెన్షనర్స్ సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

# మంథని పట్టణ సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

## - జడ్పీ చైర్మన్ పుట్ట మధు



**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటి పరిధిలోని అన్ని ప్రాంతాలను సుందరీకరణ చేయటానికి తాము ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకుంటున్నామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలసి పట్టణంలోని చెరువులను, బొక్కలవాగును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణవాసులకు ఆహ్లాదకరమైన వాతావర్ణం కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టుతున్నామని ఆయన అన్నారు. పట్టణంలోని తమ్మిచెరువు, రావులచెరువు, బొక్కలవాగుపైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. చెరువుల కట్టపైన వాకింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు సిసిరోడ్డు ఇతరాత్ర సుందరీకరణ పనులు చేపట్టుతున్నట్లు ఆయన తెలిపారు.రావులచెరువుకట్టపై నుండి హనుమాన్ దేవాలయం వరకు సిసిరోడ్డు నిర్మాణం, అదేవిధంగా శివకిరణ్‌గార్డెన్ నుండి గురుకుల పాఠశాల వరకు వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మంథని పట్టణాన్ని పూర్తి సుందరీకరణ చేసి అభివృద్ధి పథంలోకి తీసుకరావటమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# పల్లె నిద్రలో నిద్రించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాదయాత్ర నిర్వహించారు.ఈ పాదయాత్రలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుండి ప్రారంభించారు.ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులను,ప్రవేశపెట్టిన పథకాలను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రజలకు వివరించుకుంటూ పాదయాత్ర చేశారు.అనంతరం శీరుపెల్లి రమేష్ ఇంట్లో పల్లె నిద్రలో భాగంగా నిద్రించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిల్ప రమేష్,కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్‌రావు,రైతు సమితి జిల్లా మెంబర్ కోల్మురి రమణ,తెరాస మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నల్ల మైపాల్‌రెడ్డి,మండల సర్పంచులు,ఎంపిటిసిలు,ప్రజాప్రతినిధులు,మాజీ నాయకులు,తెరాస పార్టీ కార్యకర్తలు,దోసారపు బుచ్చన్న,వడ్లూరి తిరుపతి, గంగాధర్, శ్రీలం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాతృభాష దినోత్సవం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మర్రిగడ్డ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భాషా క్రీడ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వర్ణమాలను తయారు చేయించి, గ్రూపులుగా విభజించి పదాల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంపతి రమేష్ మాట్లాడుతూ మనిషి తన భావాలను వ్యక్తపరిచే ఒక సాధనం భాష, భూమిపై ఉన్న అన్ని జీవరాశుల్లో మానవుడు ఒక్కడే తన భావాలను మాటల రూపంలో వ్యక్తం చేయగలుగుతాడని, మనిషి తన మనసులోని అభిప్రాయాలు, భావాలను బహిర్గతం చేయడానికి ముఖావయంతో చేసే అర్థవంతమైన ధ్వనుల సముదాయమే భాష. మనిషి పుట్టగానే తల్లి ఒడిలో నేర్చుకునే పదాలే మాతృభాష. అవి మనిషికి ఎంతో విలువైనవి, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయన్నారు. మనిషి తాను ప్రపంచంలో అన్ని చోట్ల జయించాలంటే తన మాతృభాషను గౌరవించాలని, జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. ఇతర భాషల్లో అభ్యసించినప్పటికీ మాతృభాషను విస్మరించ చకూడదన్నారు.



ఒడే బిడ్డకు తొలిబడి. అమ్మ మాటే మాతృభాష. ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృ భాషను కూడా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విక్కుర్తి రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**వేములవాడ, ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ పట్టణ పరిధిలోని హరిహర రైస్‌మిల్‌లో ఎపి15టిసి0145 టాటా ఎస్ వాహనం, ఎపి36ఎక్స్7132 అప్పీ ఆటోలలో తనిఖీ చేయగా 20 క్వింటాళ్ళ ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులు పర్వతం నర్సయ్య, పర్వతం వంశీ, గంట సమ్మయ్య, గంట రాజులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని నిందితులను వేములవాడ పోలీస్ స్టేషన్‌లో అప్పగించి హరిహర రైస్ మిల్స్ ఓనర్స్ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా రవాణా చేసినా కొనుగోలు చేసినా అమ్మినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది తిరుపతి, షబ్బీర్, రాజేశం, అక్బర్ మహిపాల్, విజయ సారధి పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :** విద్యాబోధనలో ఉత్తమ బోధనకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందడమే కాకుండా కళారంగంలో యూట్యూబ్ ఆర్టిస్ట్‌గా, మిమిక్రీ కళాకారుడిగా, గాయకుడిగా తన యొక్క కళను ప్రదర్శిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తన కళను ప్రదర్శిస్తూ ఎన్నో అవార్డులను పొందిన ఉపాధ్యాయులు అక్కపల్లి యాదగిరిని మండల ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి, ప్రతాప నవీన్, బోయినపల్లి తిరుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్యాన మల్లారెడ్డి, ఉపాధ్యాయులు వంగ తిరుపతి, కట్కూరి ముఖేష్, తాటికొండ సంజీవ్ కుమార్, జగన్నాథ చార్య, లకావత్ రవి, పాము వెంకట్, కర్ర శ్రీధర్, పారువెళ్ళ పురుషోత్తం, గుడిమల్ల



సురేష్, కోరెపు శ్రీనివాస్, యాస శ్రీలత, నాగమణి, అనిత, సుజాత, కైరి లింగయ్య పాల్గొన్నారు.

# బాధితునికి కృత్రిమ చెయ్యి అందించిన రోటరీ క్లబ్



**రామగిరి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త** మండలంలోని రత్నాపూర్ (రాంనగర్) చెందిన గాదె మొండయ్యకు హైదరాబాద్‌లోని రోటరీ క్లబ్ వారు బ్యాటరీతో పనిచేసే కృత్రిమ చెయ్యిని మంగళవారం అందజేశారు. వివరాల్లోకి వెళ్ళితే రత్నాపూరన గ్రామంకు చెందిన గాదె మొండయ్యకు గతంలో జరిగిన ప్రమాదంలో చెయ్యి కోల్పోవడం జరిగింది. ఈక్రమంలో ఈవిషయంను రోటరీ క్లబ్ డైరెక్టర్ శ్రీదేవికి సర్పంచ్ పల్లె ప్రతిమ తెలుపడంతో స్పందించి క్లబ్ వారు రూ.20వేల విలువగల క్లబ్ వారు బ్యాటరీతో పనిచేసే కృతిమ చెయ్యిని గ్రామ పంచాయితీ కార్యలయంలో అందించారు. ఈసందర్భంగా మొండయ్య వారి కుటుంబ సభ్యులు పలువురు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి రమ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## నేడు చందుర్తి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలో బుధవారం వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు పర్యటిస్తున్నట్లు చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ చందుర్తి మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్యలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం, లింగంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు చందుర్తి ఆసుపత్రికి భూమిపూజ, 6 గంటలకు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## చందుర్తిలో వాహనాల తనిఖీ

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం సాయంత్రం ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా వాహనాల తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు సరియైన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. నెంబర్ ట్యాంపరింగ్, నెంబర్ ప్లేట్ మార్పు ఇలాంటివి చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, అతివేగంతో వాహనాలు నడపకూడదని సూచించారు.

## ఏకరూప దుస్తుల కొరకు ఎంపికకు అభిప్రాయ సేకరణ



**రామగిరి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త** సింగరేణి సంస్థలోని వివిధ క్యాటగిరిలో పని చేస్తున్న ఉద్యోగులకు ఏకరూప దుస్తుల కొరకు మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 జీయం టివిరావు, కార్పొరేట్ డిజీయం సోమయాలు గుర్తింపు సంఘం నుంచి అభిప్రాయంను తెలుసుకున్నారు. మంగళవారం మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జీయం తన్నీరు వెంకటేశ్వర రావుతో పాటు గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ, ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యలతో కార్యయలంలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా కొన్ని సంవత్సరాలుగా సంస్థలో పని చేస్తున్న వివిధ క్యాటగిరిలోని ఉద్యోగులు ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఏకరూప దుస్తుల ఎంపిక కొరకు వారి అభిప్రాయ సేకరణ చేశారు. ఈక్రమంలో గుర్తింపు సంఘం ఉద్యోగులకు ఏకరూప దుస్తుల ఎంపికలో తదితర సూచనలు చేశారు.

## అందుబాటులోకి స్విమింగ్ పూల్

**రామగిరి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త** మండలంలోని సింగరేణి సంస్థ పరిధిలోని స్విమింగ్ పూల్ అందుబాటులోకి వచ్చిందని ఆసక్తి ఉన్న వారు మెంబర్‌షిప్ తీసుకొని వినియోగించుకోవాలని సివిల్ ఎస్ఈ పద్మరాజు మంగళవారం కోరారు. వివరాల్లోకి వెళ్ళితే సెంటినరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాగణంలో గల స్విమింగ్ పూల్ ను గత కొద్ది రోజులుగా వివిధ నూతంగా పద్ధతులను చేపట్టి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆసక్తి ఉన్నవారు మెంబర్‌షిప్ కొరకు ఫీజు చెల్లించి స్విమింగ్ పూల్‌ను వినియోగించుకోవాలని ఎస్ఈ పద్మరాజు, ఆర్జీ3 యజమాన్యం ప్రకటనలో కోరింది.

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు బిఆర్ఎస్ హెచ్చరిక

వెల్గటూర్,ప్రభాతవార్త :

ఉమ్మడి వెల్గటూర్ మండలం ఆయకట్టు చివరి గ్రామాల రైతుల వ్యవసాయ భూములకు సాగునీరందించాలనే సదుద్దేశంతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నందిమేడారం రిజర్వాయర్ నుండి సాగునీరందించేందుకు లింక్ కెనాల్ నిర్మాణానికి రూ.12.40 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తే జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దురుద్దేశంతో ధర్మారంకు చెందిన కొంత మంది వ్యక్తులతో కలిసి లేనిపోని సత్యదూరమైన ఆరోపణలతో సోమవారం పెద్దపెల్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి పనులు నిలిపివేసేలా కుట్రచేస్తున్నారని ఆరోపిస్తూ వెల్గటూర్ ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ నాయకులు,రైతులు వెల్గటూర్ అంబేద్కర్ చౌక్ వద్ద మంగళవారం ధర్నా చేసిన అనంతరం బహిరంగ సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎండపల్లి డి 83 బి కెనాల్‌కు అనుసంధానం చేసే ఈ కాలువల ద్వారా రాజారాంపెల్లి, ముంజపల్లి, మారెడుపల్లి, ఎండపల్లి ,



పాతగూడూర్,సురారం,చెగ్యాం,గొడిశెలపేట,పైడిపల్లి,సంకెనపల్లి,కిషన్‌రావుపేట,అంబారిపేట,శాఖాపూర్,రాజక్కపల్లి గ్రామాల చివరి భూములకు సాగు నీరందించి రైతులు సంతోషిస్తారని ఇలాంటి మంచిపని రైతులకు మేలు జరుగుతుంటే ఇక్కడ ఈశ్వర్‌కు మంచి పేరు వస్తుందోనని అడ్లూరి కుట్రలు చేయడం విడ్డూరమని వెల్గటూర్ ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,రైతులు విమర్శించారు. ఇప్పటికి 4 సార్లు ఓడినా బుద్ది రాలేదని అడ్లూరిని దుయ్యబట్టారు. ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి కొప్పుల ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని,తిరిగి అడ్లూరి ఓటమి కాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి,గోళి రత్నాకర్,చల్లూరి రామచంద్రంగౌడ్, సింహాచలం జగన్,ఎండి రియాజ్, జూపాక కుమార్,కుమ్మరి వెంకటేష్, రామిల్ల సనీల్,గుండా జగదీశ్వర్,రంగు తిరుపతి,నర్సింగారావు,బిడారి తిరుపతి,అల్లం శంకరయ్య,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మండలంలో 1449కి చేరిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు

## నేటితో 13కోట్ల, 65లక్షల, 65వేల, 572రూపాయలు పంపిణీ

## ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్ల పెళ్ళికి మేనమామ కట్నంగా 1449 మంది లబ్ధిదారులకు గాను 13కోట్ల, 65లక్షల, 65వేల, 572రూపాయల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరిగిందని హుస్నాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం రోజు చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రెవెన్యు శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ ముబీన్



అహ్మద్ అధ్యక్షత ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల ద్వారా సాగునీరు, నాణ్యమైన విద్యుత్, రైతు బంధు, రైతు భీమాతో రైతుల కుటుంబాలకు తగిన భరోసాను కల్పిస్తూ వ్యవసాయ పంటల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి కొనుగోలు కేంద్రాల ద్వారా వేలాది క్వింటాల్ల ధన్యాన్ని కొనుగోలు చేసి రైతు ముఖాల్లో ఆర్థిక భరోసాను నింపడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సక్సెస్ అయిందన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీతో బాటు ఈ సందర్భంగా 11మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పిటీసీ గీకురు రవీందర్, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఎంపిడీఓ ఎం నర్సయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు .

# ఎల్ఐసీ పాలసీదారుల సేవల కోసమే ప్రీమియం పాయింట్ కేంద్రాలు

## డివిజనల్ మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్‌కే శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాతవార్త



హుస్నాబాద్ ఎల్ఐసీ బ్రాంచీ పరిధిలోని పాలసీదారుల సేవల నిమిత్తం రెన్యువల్ ప్రీమియం సకాలంలో చెల్లించటానికి గాను ప్రీమియం పాయింట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరగుతుందని కరీంనగర్ డివిజనల్ మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎల్ఐసీ పాలసీదారుల సేవా కేంద్రమైన ప్రీమియం పాయింట్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పాలసీదారులు సకాలంలో పాలసీలకు సంబంధించిన ప్రీమియాన్ని చెల్లించటానికి బ్రాంచీతో బాటు ప్రీమియం పాయింట్స్, గూగుల్ పే, ఫోన్ ఫే, ఆన్‌లైన్ ద్వారా కూడా ప్రీమియాల్ని చెల్లించి పాలసీలపై వచ్చే బెనిఫిట్, సేవల్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రీమియం పాయింట్ నిర్వాహకుడు, ఎల్ఐసీ ఏజెంట్ షేక్ మహ్మద్ బియాబానీ, డివిజన్ అధికారి ప్రేంసాగర్‌రెడ్డి, బ్రాంచీ మేనేజర్ రవీందర్, బ్రాంచీ ఉద్యోగులు సదాశివరెడ్డి, అశోక్, రవీందర్, లియాఫీ అధ్యక్షులు బాపురావు, కోశాధికారి కొమురెల్లి, ఏజెంట్లు రాజేంద్రప్రసాద్, అక్కు ప్రభాకర్, పుల్లూరి రాజు, జాగిరి రాజు, మాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రేస్ నాయకులు

మానకొండూర్, ప్రభాతవార్త :

ఆల్ ఇండియా కాంగ్రేస్ కమిటీ ఏఐసీసీ సభ్యుడిగా నియమితులైన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్‌ను తన నివాసంలో మంగళవారం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఎంపీటీసీ చలిగంటి సంపత్, గట్టు శ్రీధర్, గసింగటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడాకారులు స్ఫూర్తిదాయకంగా నిలవాలి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

క్రీడాకారులు పోటీల్లో స్ఫూర్తిదాయకంగా నిలవాలని బిఆర్ఎస్ కమాన్‌పూర్ మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత అన్నారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని రాంనగర్‌లో శ్రీరామ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి స్పెషల్ నైట్ సర్కిల్ సీజన్ 4లో గెలుపొందిన జట్లకు సోమవారం రాత్రి క్రీడాకారులకు బహుమతులతోపాటు నగదు అందజేశారు. విన్నరగా ఇస్లాంనగర్ టీంకు 8,116 రూపాయలు, ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన రాఖీ ఫాలోవర్స్‌కు 5,116 రూపాయలు, తృతీయ స్థానంలో నిలిచిన లింగాల వారికి 1116లు, జ్ఞాపికలను అందజేశారు. కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, నాయకులు నీలం శ్రీనివాస్, పాల్గొన్నారు.




# మానకొండూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మానకొండూర్ పోలీస్ స్టేషన్‌కు మొదటిసారిగా వచ్చిన కమీషనర్ సుబ్బారాయుడుకు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్‌లోని పరిసర ప్రాంతాలను సీపీ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న వివిధరకాల నేరాలను సమీక్షించారు. వివిధ విభాగాల పనితీరును అడిగా తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు నిరంతరం తనిఖీలు, దాడులను కొనసాగించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బందితో సమావేశమై వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. సీసీ కెమరాలు పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉండే తన దృష్టికి తీసుకురావాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ఏఎస్సై రాజయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన చీకటి కొమురయ్యగౌడ్(50) గత కొద్ది సంవత్సరాలుగా పెద్దపల్లి పటణంలోని తాటి చెట్లను గీస్తూ జీవనం సాగిస్తున్నాడు.రోజులాగే నిన్న సోమవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా మోకుజారి కింద పడడం జరిగింది. గమనించిన స్థానికులు వెంటనే కొమురయ్యగౌడ్‌ను కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. కొమురయ్యకు తలకు,చేతులకు బలమైన గాయాలు తగిలాయి. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కొమురయ్యగౌడ్‌కు ప్రభుత్వం సహాయం తక్షణ సహాయం కింద 15 వేల రూపాయలు అలాగే ఎక్స్గ్రేషన్ మంజూరు చేయాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర న్యాయ సలహాదారు చీకటి సంతోష్‌గౌడ్,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాక్షులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల లాలపల్లి గ్రామానికి చెందిన బాసంపెల్లి క్రాంతి కుమార్ అనారోగ్యానికి గురి కావడంతో నిరుపేద కుటుంబం అయినందున ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరు కావడంతో మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,నాయకులు తానుపర్తి మోహన్‌రావు,బద్దం తిరుపతిరెడ్డి,కమలాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని నమ్మండి అభివృద్ధి బాటలో నడవండి

-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిన్నాచ్చిన సంక్షేమ పథకాల వల్లే బీఆర్ఎస్ పార్టీ వైపు నియోజక వర్గ ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని కొత్తూర్ గ్రామంలో ఇతర పార్టీలను విడిచి బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరై వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను డప్పుచప్పులతో గ్రామంలో ర్యాలీ తీసి సమావేశం జరిగే స్థలానికి ఘనంగా గ్రామస్తులు తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి లోటు పాట్లు జరగకుండా ప్రజలలో అభివృద్ధి పరుసూతన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామస్తులు అడిగిన సీసీ రోడ్లను , దళిత బంధు పథకాలను, డబుల్ బెడ్ రూమ్‌ను త్వరలో ఇస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ చంటి, మండల కన్వీనర్ వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్లా, రాంబాబు, ప్రకాష్, గంగాధర్, పొచ్చన్న, గజానంద్, పల్లవి, సంతోష్, మాధవ రావు, నారాయణ, శేఖర్, ప్రతాప్, విఠల్, ప్రేమ్‌సింగ్ పాల్గొన్నారు.

## ప్రజల ఇక్కట్లు తీర్చే ప్రభుత్వం బీఆర్ఎస్

-ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



గతంలో కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డ పట్టణ ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రతిపక్ష నేతలు అనవసర విమర్శలు చేయకుండా అభివృద్ధిపై సలహాలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజల ఇక్కట్లను తీర్చడానికి కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, కౌన్సిలర్లు అర్చన, రాంకుమార్, సంగీత, ధమ్మపాల్, బండారి సతీష్, అశోక్‌స్వామి, సంద నర్సింగ్, దివిటి రాజు, నాయకులు స్వరూపరాణి, దాసరి రమేష్ పాల్గొన్నారు.

## తరుణం బ్రిడ్జిపై ఎన్‌హెచ్ఐ, ఆర్అండ్‌బీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

జైనథ్, ప్రభాతవార్త:



ఇటీవల పగుళ్లు తేలిన తరుణం బ్రిడ్జికు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎన్‌హెచ్ఐఅధికారులు, ఆర్ అండ్ బీ అధికారుల బృందంతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఇటీవల తరుణం బ్రిడ్జి పగుళ్లు తేలడంతో ముందస్తు జాగ్రత్త చర్యగా ఆ వంతెన గుండా రాకపోకలను మూసివేశారు. అయితే గత 18 నెలల కిందటే జాతీయ రహదారి 353బి నిర్మాణం కోసం ఆర్అండ్‌బీ నుంచి కేంద్రం స్వాధీనంలోకి తీసుకోవడంతో ఎన్‌హెచ్ఐ అధికారులతో సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తాంసి, ప్రభాతవార్త:



మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ మునిగెల లక్ష్మీ నరిసింహ మాతృమూర్తి మునిగెల భూదేవి(భూమక్క) ఇటీవల మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ సదానందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కౌడాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతకలపై దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధం

-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్, ప్రభాతవార్త:



ప్రజాస్వామిక దేశంలో ప్రశ్నించే గొంతుకలపై దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హిట్లర్ పాలనను తలపిస్తుందన్నారు. పవన్‌పై దాడి చేసిన నాయకులను వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపాలని, లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కయుంబాయ్, బీరుదుల లాజర్, ఆర్షద్‌బాయ్, దూట రాజేశ్వర్, మైనార్టీ అధ్యక్షులు సలీం, యూత్ అధ్యక్షులు నరేష్, బచల రవి, బానోత్ జైవంత్‌రావు, సయాద్, నిసార్ రాధబాయి, హైమద్, శ్రీరామ్, శంకర్ పాల్గొన్నారు.

## ప్రజలను రక్షించడమే బీజేపీ ధ్యేయం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రజలను రక్షించడమే బీజేపీ ధ్యేయమని బీజేపీ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని పల్లి(బి) గ్రామంలో శక్తి కేంద్రం కార్నెర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ముఖ్యమైనవి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ప్రతి పేద వారికి ఇస్తామని కేసీఆర్ గొప్పగా చెప్పినాడు ఒకే చిన్న ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు జీవనాన్ని సాగిస్తున్న తరుణంలో ఎన్నికల హామీగా మీకు డబుల్ బెడ్ రూమ్ ఉచితంగా కట్టి ఇస్తామని మాయ మాటలు చెప్పి ఒకటికి రెండుసార్లు ఓట్లు దండుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల బాధ్యులు విజయ్, మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి స్వామి, ఉపాధ్యక్షులు నక్క ధనంజయ, మండల ప్రధాన కార్యదర్శి దేవన్న, బీజేవైఎం మండల అధ్యక్షులు కిరణ్, నారాయణరెడ్డి, కైలాస్, నవీన్, ప్రీతమ్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు అనిల్, ప్రశాంత్, మహేశ్, సాయి, ఆశన్న పాల్గొన్నారు.

## రైతుబంధు జిల్లా సభ్యులుగా గడ్డం జగదీష్‌రెడ్డి

జైనథ్, ప్రభాతవార్త:

రైతుబంధు జిల్లా సభ్యులుగా జైనథ్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం జగదీష్‌రెడ్డి నియమితులయ్యారు. రైతుబంధు జిల్లా సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగురామన్నలకు గడ్డం జగదీష్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఆదిలాబాద్ వార్త

## హస్నాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

తాంసి, ప్రభాతవార్త:



మండలంలోని హస్నాపూర్ (బొరుసు) గ్రామాన్ని మంగళవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సందర్శించారు. గ్రామంలో ఏర్పడ్డ సమస్యలను అడిగి తెలుసుకొనిన గ్రామంలో ఉన్న హనుమాన్ మందిరాన్ని సందర్శించారు. నిర్మాణానికి ప్రభుత్వం తరపున సహకరిస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ నర్సిములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రరెడ్డి, అధికార ప్రతినిధి ముట్టే కిరణ్‌కుమార్, దేవాపూర్ సర్పంచ్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి


తాంసి, ప్రభాతవార్త:



యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్‌రెడ్డి అన్నారు. ఇటీవల అగ్నిపథ్‌కు తాంసి మండలానికి చెందిన నలుగురు యువకులు శ్రీకాంత్, ధనుస్, తేజస్, రాకేష్‌లు ఎంపికయ్యారు. కాగా వారితో పాటు ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న సాయికుమార్‌లను మంగళవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ ప్రవీణ్‌రెడ్డి, కార్యదర్శి సుభాష్ నాయకులు విలాస్, నర్సారెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కోతుల బెడద

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కోతుల బెడద ప్రజలకు ప్రమాదానికి గురి చేసే విధంగా ఉంది. ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఇండ్లలో చొరబడి తిను బండారాలను ఎత్తుకెళ్తున్నాయి. ఇండ్లలో చొరబడడానికి వెళ్లినప్పుడు వాటిని తరమ దానికి ప్రయత్నిస్తే మీద పడి కరిచే విధంగా ప్రవర్తి స్తున్నాయి. గతంలో ఇదే విధంగా కోతుల బెడద ఉన్నప్పుడు స్థానిక సర్పంచ్ చొరవ తీసుకొని కోతులను పట్టించారు. కానీ మరో మారు కోతులు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని కోరారు.

## మండల కేంద్రంలో కలప పట్టివేత

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని గుత్పాల గ్రామం నుంచి అక్రమంగా ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న కలపను టోల్‌ప్లాజా వద్ద పోలీసు అధికారులు పట్టుకున్నారు. ఆడే కైలాస్, ఇందల్‌సింగ్ అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న కలపను పోలీసు అధికారులు పట్టుకొని ఫారెస్ట్ అధికారులకు అప్పగించడం జరిగింది. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గణేష్ వివరణ కోరగా విచారణ జరిపిస్తున్నట్లు తెలిపారు.

# నూతన కేజీబీవీ కళాశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి అల్లోల

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో రూ.2 కోట్ల 5 లక్షలతో నిర్మించిన కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయం నూతన కళాశాల భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి అన్నారు. ఎక్కడ చూసినా పచ్చని పొలాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బాలికలకు పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ కూడా ఉండాలన్న ఉద్దేశంతో కేజీబీవీలలో ఇంటర్మీడియట్ వరకు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బాలురతో సమానంగా బాలికలు కూడా చదువుకోవాలనే ఉద్దేశంతోనే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఏర్పాటు అయినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యాధునిక హంగులతో వాటికి నూతన భవనాలను నిర్మిస్తోందని గుర్తుచేశారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడుకున్న భోజన సదుపాయాలు ఏర్పాటుచేసిందని తెలిపారు. అనంతరం విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. మంత్రి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ కొరిపెల్లి విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, కలెక్టర్ కె.వరుణ్‌రెడ్డి, డిఈవో రవీంధర్‌రెడ్డి, లైబ్రరీ చైర్మెన్ ఎర్రవోతు రాజేంధర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఎంపిపి మహిపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, మండల ఇంచార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ మురళీకృష్ణ పాల్గొన్నారు.



నిర్మల్ వార్త

## జిల్లా ఆసుపత్రిని సందర్శించిన మంత్రి అల్లోల

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు బుధవారం జిల్లా ఆసుపత్రిని సందర్శించి సిటీ స్కానింగ్‌ను ప్రారంభించనున్న నేపథ్యంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మంగళవారం రోజు జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఒక కోటి 50 లక్షలతో సిటీ స్కాన్ నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సిటీ స్కాన్‌ను ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. ఆసుపత్రి మొదటి అంతస్థు భవన నిర్మాణ పనులను, ఆరోగ్య ప్రసూతి వార్డులను పరిశీలించారు. జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సలహా కమిటి సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైద్యాధికారి ధన్‌రాజ్, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తాండ్రలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండల కేంద్రంలోని తాండ్ర గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జి జంగిలి రవి ఆధ్వర్యంలో బీజేపి కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా బిజేపి పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ మాట్లాడుతూ కేసీఆర్ దళితులకు మూడు ఎకరాలు ఇవ్వలే, దళిత ముఖ్యమంత్రిని చేయలే, నిన్న మరణించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు అధికారికంగా చేయకపోవడం, నిజాం రజాకార్ల అంత్యక్రియలు అధికారికంగా చేయడం కేసీఆర్ వైఖరి ఏంటో తెలుస్తుందన్నారు. తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబానికే నీళ్లు, నియామకాలు, నిధులు వచ్చాయని, తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మిగిల్చి యువతను మోసం చేస్తుందన్నది కేసీఆరే అన్నారు. రైతులకు నరేంద్రమోడీ కిసాన్ సమ్మాన్ నిధి కింద పేద రైతులకు డబ్బును వేస్తే కేసీఆర్ మాత్రం రైతుబంధు కింద వారి కుటుంబ అకౌంట్‌లలో కోట్ల రూపాయలు వేసుకుంటున్నాడని అన్నారు. స్థానిక మంత్రి వైఫల్యాలను ఎండగడుతూ కేంద్రంలోని బిజేపి పాలనలో ప్రజలకు ఎలాంటి భరోసా ఇస్తుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రాచకొండ సాగర్, మండల అధ్యక్షులు కరిపె విలాస్, చేరికల కమిటి చైర్మెన్ నూతుల భూపతిరెడ్డి, దళితమోర్చా మండల అధ్యక్షుడు శంకర్, బొడిగె గంగాధర్, వినోద్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన కాంగ్రెస్ నేత వినోద్ నాయక్

*పెంబి, ప్రభాతవార్త :*



ఇటీవల రోడ్డుపైనే డెలివరీ అయిన పెంబి మండలంలోని దోంధారి గ్రామపంచాయతీకి చెందిన మహిళని ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్ పరామర్శించారు. వినోద్ మాట్లాడుతూ బంగారు తెలంగాణలో ఏయిర్ అంబులెన్స్‌లు పెడ్తా అని హామీనిచ్చిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీల కోసం 100 కోట్లు పెట్టి విమానం కొన్నాడు తప్పా ఆదివాసి మహిళలకు రోడ్డుపైన డెలివరీ అయ్యేలా దరిద్రం తెలంగాణ తీసుకొని వచ్చాడని విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే బాధితురాలిని పరామర్శించకపోవడం సిగ్గుచేటన్నారు. ఆదివాసుల ఓట్లతోని ఎంపీగా గెలిచిన సోయంబాపురావు ఆదివాసుల అభివృద్ధికి ఏమి చేశాడని ప్రశ్నించారు. బాధితురాలికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, నాయకులు తులాల శంకర్, వసంత్‌రావు, మల్లెపల్లి స్వామి, గంగాధర్, రాజు నాయక్, రాజన్న, వినోద్, లక్ష్మణ్, శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా అమ్మపాట విడుదల

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో కళ మ్యూజికల్ ఛానెల్ ఆధ్వర్యంలో అమ్మ గురించి వ్రాసిన పాటను మంగళవారం రోజు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఇందులో అమ్మ, మేనత్త గురించి మంచి మెసేజ్ ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని, కావున ప్రతీ ఒక్కరూ కళ మ్యూజిక్‌ని ఆదరించాలని కళాకారులు కోరారు. కళా మ్యూజిక్ ఛానెల్ యాక్టర్ గంగవ్వ, చందు, అనీల్, శ్రీకాంత్, రాజు మాకు ఎంతో సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కొరిపెల్లి విజయక్ష్మి రాంకిషన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాం రెడ్డి, జాం సర్పంచ్ మురళీకృష్ణ, ఎంపిటిసి వనజ, చంద్రశేఖర్, అడెల్లి పోచమ్మ దేవస్థాన చైర్మెన్ ఐటి చందు, నటులు నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత చట్టం-2013ను పటిష్టంగా అమలు చేయాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఆహారభద్రత చట్టం-2013 అట్టహాసంగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మెన్ తిరుమల్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో రాష్ట్ర ఆహారభద్రత కమీషన్ చైర్మెన్ తిరుమల్‌రెడ్డి అదనపు కలెక్టర్ రాంబాబు, సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్లు, అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది చిత్తశుద్ధితో విధులు నిర్వహించి పేద ప్రజలకు సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పోషకాహార పదార్థాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి సహకరించాలన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి లోటుపాట్లు సరిదిద్దాలని అన్నారు. పౌష్టికాహారం విషయంలో ఐసిడిఎస్ సిబ్బంది కీలక బాధ్యతలు వహించాలని తెలిపారు. తమ ఫిర్యాదులలో టోల్ ఫ్రీ నెంబర్ 1967 ద్వారా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ విజయలక్ష్మి, ఆర్డీవో స్రవంతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన డిఆర్‌డిఓ

*నిర్మల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రావెల్ రోడ్డు వేస్తున్నారు. ఈ పనులను పరిశీలించడానికి నిర్మల్ జిల్లా డిఆర్‌డివో విజయలక్ష్మి సందర్శించి పనులను పరిశీలించారు. తగిన సూచనలు ఇచ్చి పనులను తొందరగా పూర్తి చేయాలని మండల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిడిఓ ప్రసాద్, ఏపివో ఈసీ టిఏ పిఎస్‌ఎఫ్‌లు పాల్గొన్నారు.

## అన్నదాత కుటుంబానికి అండగా రైతు భీమా

**- రైతుభీమా చెక్కును అందజేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం అహర్నిషలు కృషి చేస్తున్నదని, అన్నదాతల కుటుంబాలు కష్టాలపాలు కావొద్దన్న సదుద్దేశంతో రైతుభీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. రైతు ఏ కారణం చేత మృతిచెందిన ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తూ అండగా నిలుస్తుందని తెలిపారు. రూ.5 లక్షల రైతుభీమా చెక్కును ఆయన కుటుంబానికి (రైతుభార్య ఉమకు) అందజేశారు.

## నేడు శెనగ టోకెన్ల పంపిణీ

*ముధోల్, ప్రభాతవార్త :*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బిద్రెల్లి హెడ్ క్వార్టర్స్ ఆధ్వర్యంలో ముధోల్‌లో శెన టోకెన్స్ ఇవ్వనున్నట్లు పిఏసిఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 22వ తేది బుధవారం ఉదయం 8.30 గంటలకు మండలంలోని రైతులకు టోకెన్స్ ఇస్తామని తెలిపారు. శెనగ పంట ఆన్‌లైన్‌లో ఉన్న సర్వే నెంబర్ గల పాస్‌బుక్, ఆధార్‌కార్డు, అకౌంట్ నెంబర్ తీసుకుని రావాలని తెలిపారు. ఒక్కొక్కరికి మూడు టోకెన్స్ ఇస్తామని అన్నారు.

## విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత

*ముధోల్, ప్రభాతవార్త :*



మండలస్థాయిలో జరిగిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండల, జిల్లాస్థాయిలో బాసర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పిపలే శుభం, పింపలే నాగవత్, ఋతుజలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో రవీంధర్‌రెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. దీంతో వారిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# బాల్య వివాహాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు

**-జాతీయ బాలల హక్కుల కమీషన్**

కలెక్టరేట్, ప్రభాతవార్త

బాల్య వివాహాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జాతీయ బాలల హక్కుల కమీషన్ ప్రతినిధులు అన్నారు. మంగళవారం నూఢిల్లీ నుండి దూరదృశ్య మాధ్యమంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో బాల్య వివాహాల నియంత్రణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, గ్రామస్థాయిలో వివాహాలు జరుగకుండా తీసుకోవలసిన చర్యలపై వివరించారు. ఈ క్రమంలో బాల్య వివాహాల నివారణ కోసం ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణ కోసం అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో చర్యలు తీసుకోడం జరుగుతుందని తెలిపారు. వివాహానికి ముందే అరికట్టేందుకు పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నామని, గ్రామ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచుల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలపై ఉన్నతాధికారులకు సమాచారం అందించడంటపై అభ్యంతరాలు ఉన్న వారి గోప్యత కోసం 1098 నెంబర్ ద్వారా సమాచారం అందించ వచ్చని ప్రచారం నిర్వహిస్తున్నామని, బాల్య వివాహాల నియంత్రణలో పెళ్లికి వచ్చే వారు, క్యాటరింగ్, టెంట్, ఫంక్షన్ హాల్, ప్రింటింగ్ ప్రెస్, డి.జె ఏర్పాట్లు చేసే వారితో పాటు ఆయా మత సంప్రదాయాల ప్రకారం వివాహాలు జరిపించే పురోహితులు, చర్చి ఫాదర్లు, ముస్లిం మత పెద్దల సహకారం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, సి.డబ్ల్యూ.సి సభ్యులు సైమన్, డి.సి.పి.ఓ ఆనంద్, సెక్టోరల్ అధికారి సర్దార్ అలీఖన్, లేబర్ శాఖ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సి.ఐ. రాజు, ఎస్.ఐ ఉదయ్ కిరణ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాడీ బిల్డింగ్ పోటీలను విజయవంతం చేసి బెల్లంపల్లికి మంచి పేరు తీసుకురావాలి

**-ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి స్కై జిమ్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన బెల్లంపల్లి ఎఎంసి మైదానంలో నిర్వహించనున్న తెలంగాణా బాడీ బిల్డింగ్ పోటీలకు(మిస్టర్ ఐరన్ మ్యాన్-2023) సంబంధంచిన వాల్ పోస్టర్‌లను మంగళవారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలను విజయవంతం చేసి బెల్లంపల్లికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. బెల్లంపల్లిలో ఎంతో మంది క్రీడాకారులు వున్నారన్నారు. పోటీల నిర్వాహకులు మాటాడుతూ రాష్ట్ర స్థాయి మిస్టర్ ఐరన్ మ్యాన్ టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిస్టర్ ఐరన్ మ్యాన్‌కు 50వేలు, మిస్టర్ ఆదిలాబాదుకు 15వేలు అందజేయడంతో పాటు మొదటి గోల్డుకు 5వేలు, రెండవ సిల్వర్‌కు 4వేలు, మూడవ బ్రాంజ్‌కు 3వేల రూపాయలను అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బెల్లంపల్లి బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి పన్నాల సదానందం, జిల్లా క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి టి.రాజన్న, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి మండలం పెరకపల్లి గ్రామంలో 11 లక్షలు, బట్వానపల్లి గ్రామంలో 26 లక్షలు, తాళ్లగురిజాల గ్రామంలో 19లక్షలు, మాలగురిజాల గ్రామంలో 3లక్షలు, దుగ్నెపల్లిగ్రామంలో 8లక్షలు మొత్తం 67లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను, దుగ్నేపల్లి గ్రామంలో 20లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ గోమాస శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాణి, కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, స్థానిక సర్పంచ్ పద్మావతి, ఎంపీడీఓ రాజేందర్, ఏఈ పరంజ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలు సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్యమం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం. ఆడివయ్య తెలిపారు. మంగళవారం చిక్కడపల్లి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జెర్కొని రాజులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2010 ఫిబ్రవరి 20-21 తేదీల్లోల ఆత్మ గౌరవం, హక్కుల సాధన లక్ష్యాలతో సంఘం ఏర్పడిందన్నారు. సంఘం ఏర్పడి 13ఏండ్లు అయిన సందర్భంగా ఈనెల 28 వరకు ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు జరుపుతామని తెలిపారు.

## రక్తదానంతో మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు

హాజీపూర్, ప్రభాతవార్త



రక్తదానం మరొకరి ప్రాణాల్ని కాపాడాలని యువరాజ్యం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు గొర్రె లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రసాద్ సర్జికల్ లాప్రోస్కోపి హాస్పిటల్‌లో హాజీపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గెల్లు వెంకటికి కాలుకు శస్త్ర చికిత్స (ఆపరేషన్ కొరకు) అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావాలని వెంకటి కొడుకు గెల్లు రామన్న యువరాజ్యం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులను సంప్రదించగా విషయం తెలుసుకున్న యువరాజ్యం స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి చింతకింది మధుసుధన్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపత్కాలంలో స్పందిచినందుకు గెల్లు వెంకటి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువరాజ్యం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు గొర్రె లక్ష్మణ్, పేషెంట్ కొడుకు గెల్లు రామన్న తదితరులు పాల్గొన్నారు.

## శార్త విఠల్ సంతాప సభ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రం లో మంగళవారం ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం తలమడుగు కార్యాలయంలో ము డు టపు దామోదర్‌రెడ్డి అధ్యక్షుల అధ్యక్షతన ఇటీవల మరణించిన డైరెక్టర్ శార్త విఠల్ సంతాప సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సొసైటీ చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి మాట్లాడారు. శార్త విఠల్ మూడు సంవత్సరాల పాటు మాతో కలిసి మెలిసి ఉండి మా నుంచి దూరమైన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నల్ల పద్మాకర్‌రెడ్డి, డైరెక్టర్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, లోక లింగారెడ్డి, సల్ల సుధాకర్ జాదవ్, మనీ రామ్,కసులా లక్ష్మీ, రేంజర్ల ఆశమ్మ, డైరెక్టర్లు సంఘం సభ్యులు సంఘ సీఈఓ ఎం శ్రీనివాస్, సిబ్బంది కె. సాగర్, జై గంగయ్య, ఎం. భీంరావు, సత్యనారాయణ, ముస్తఫా, రమాకాంత్ పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## పోలంపల్లి వద్ద ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి

బెల్లంపల్లి, ప్రభాతవార్త



కన్నెపల్లి మండలం పోలం పల్లి మూలమలుపు వద్ద ఆటో బోల్తా పడింది. వివరాల్లోకి వెళ్తే బెల్లంపల్లి హనుమాన్ బస్తీకి చెందిన పొట్ట గట్టయ్య(46) ఆటో నడుపుకుంటూ భార్య, కూతురుతో జీవనం సాగిస్తున్నాడు. కన్నెపల్లి వైపు కిరాయి దొరకడంతో అటుగా వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో పోలంపల్లి స్టేజీ వద్ద ప్రమాదవశాత్తు ఆటో రోడ్డు కిందికి దూసుకు వెళ్లడంతో ఆటో పల్టికొటింది. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు వచ్చి రోదించిన తీరు కంట తడి పెట్టించింది. మృతుడికి భార్య కూతురు ఉన్నారు. సంఘటన స్థలాన్ని తాండూర్ ఎస్సై సమ్మయ్య, కన్నెపల్లి ఏఎస్సై వెంకన్న పరిశీంచి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మాతృభాషాను బ్రతికించుకుందాం

**-సీఓఈ బెల్లంపల్లి ప్రిన్సిపాల్ ఐనాల సైదులు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు అమ్మ ఒడి నుండి బడికి వచ్చేంత వరకు భావాల వ్యక్తీకరణకు నేర్చుకున్న మాతృ భాషను మాట్లాడటం ద్వారా మాతృ భాషను బ్రతికించుకుందామని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సీఓఈ బెల్లంపల్లి ప్రిన్సిపల్ ఐనాల సైదులు సూచించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా గురుకులలో లాంగ్వేజ్ క్లబ్ నిర్వహించిన బహుభాష కవిసమ్మేళనంలో విద్యార్థులనుద్దేశించి మాటాడారు. భావాల వ్యక్తీకరణతో పాటు ఒక జాతి, ప్రాంత సంస్కృతి, వారసత్వ సంపదల్లో మాతృభాషకు అగ్రస్థానం ఉంటుందన్నారు అనంతరం నిర్వహించిన బహుభాషా కవి సమ్మేళనంలో తెలుగు, హిందీ, ఆంగ్లం, గోండి, మరాఠ మాతృభాషలుగా కలిగిన విద్యార్థులు ఆయా మాతృభాషల్లో కవితాగానం చేసి ఔరా అనిపించారు. కార్యక్రమంలో ముందుగా మాతృభాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కవితాగానం చేసిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లాంగ్వేజ్ క్లబ్ అధ్యక్షులు కోట రాజ్‌కుమార్, జెవిపి దాసం అజిత, సభ్యులు స్రవంతి, విజయ్, చంద్రశేఖర్, హారిక, ప్రేమలత, సబియా భాను, యండి కౌసర్, ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, పి.రాజ్ కుమార్, కొక్కుల రాజేష్, రమాదేవి, అధ్యాపకులు మిట్టా రమేష్, రాజేష్, రఫి, రాజేందర్ విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రక్త నిధి కేంద్రంలో బ్లడ్ డొనేషన్ చైర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం

మంచిర్యాల, ప్రభాతవార్త



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల రక్త నిధి కేంద్రంలో రక్తదానం చేయడానికి వస్తున్న రక్త దాతలు మరింత సౌకర్యవంతంగా రక్తదానం చేసే విధంగా చూడటం కొరకు జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి విర్చో బయోటిక్ కంపెని ప్లాస్మా డివిజన్ హెడ్ బాల కృష్ణ రెడ్డిని కోరగా దానికి స్పందించి బాల కృష్ణ రెడ్డి రెండు లక్షల విలువ గల 3బ్లడ్ డొనేషన్ చైర్స్‌లను ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల రక్త నిధి కేంద్రానికి డొనేషన్ చేశారు. మంగళవారం రోజు బ్లడ్ డొనేషన్ చైర్స్‌లను విర్చో బయోటిక్ కంపని ప్లాస్మా డివిజన్ హెడ్ బాల కృష్ణ ప్రారంభించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి విర్చో బయోటిక్ కంపెనికి హృదయపూర్వక దాన్యవాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా చైర్మన్ చందూరి మహేందర్, కమిటీ సభ్యులు యెడ్ల కిషన్, వైద్యులు డా॥కిషోర్, విర్చో బయోటిక్ కంపెని ప్లాస్మా డివిజన్ హెడ్ బాల కృష్ణ రెడ్డి, ప్లాస్మా డివిజన్ ఇంచార్జ్ తిరుపతి, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేయాలి

**- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి**

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



సంత్ సేవాలాల్ ఆశయ సాధన కోసం యువతి నిరంతరం కృషిచేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ పక్క మైదానంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు అధ్యక్షతన నిర్వహించిన సేవాలాల్ 284వ జయంతి వేడుకలకు ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమాంత్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాలాల్ జయంతి రోజునే కాకుండా నిరంతరం ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలన్నారు. సేవాలాల్ దీక్ష పరులకు ప్రధాన క్షేత్రమైన శంకర్ లొద్దిని టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ హేమంత్ మాట్లాడుతూ 284 సంవత్సరాల క్రితం సేవాలాల్ చెప్పిన అంశాలు నేటికి చలామణిలో ఉన్నాయన్నారు. రానున్న కొన్ని యుగాల వరకు ఇవి వర్తిస్తాయని వాటిని అనుసరించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. నిత్య జీవితంలో మనిషి పాటించాల్సిన 25 అంశాలు సేవాలాల్ తెలియజేశారని అన్నారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ఆధ్యాత్మిక కార్యక్రమ అని అన్నారు. దేశానికి సేవాలాల్ దీక్ష పరిచయం చేసింది ప్రేమ్‌సింగ్ మహరాజ్ అని జాతీ అభివృద్ధికి కోసం ఎంగానో కృషిచేశారని అన్నారు. జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని మణెమ్మ, ఎంపిపి మల్లికార్జున్, సేవాలాల్ ఉత్సవ కమిటి రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్, జిల్లా అధ్యక్షుడు గుగులోత్ రవినాయక్, కార్యదర్శి శివప్రసాద్, గౌరవ అధ్యక్షుడు శంకర్ నాయక్, వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, నాయకులు రాథోడ్ గణేష్, ఆత్మారాం నాయక్, కిరణ్ నాయక్, జాదవ్ గణపతి రాథోడ్ నారాయణ, ధర్మ ప్రచారక్ ఆడే ప్రేం జిల్లాలోని వివిధ మండలాల లంబాడాలు పాల్గొన్నారు.

## వాహనాల ట్యాక్స్ సకాలంలో చెల్లించాలి

జైనూర్,ప్రభాతవార్త :



వాహనాల రోడ్ ట్యాక్స్ సకాలంలో చెల్లించాలని మోటర్ వెహికిల్ ఇన్సి పెక్టర్ ఉమాపరమేశ్వర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని ట్యాక్స్ డ్యూ, లైసెన్స్ లేని వారికి వాహనాలను సీజ్ చేసి జైనూర్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ భారీ వాహనదారులు టెక్స్‌లు సకాలంలో చెల్లించాల్సిందే వచ్చేది మార్చ్ నెల స్పెస్సల్ డ్రైవన్ నిర్వహిస్తునం తప్పించుకునే ప్రయత్నం చేస్తే పట్టుబడితే మూడు రేట్లు ఫైన్ విధించబడును. ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మంచి ప్రయాణాలను తరలించరాదన్నారు. డ్రైవర్లు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ ఎంవిఐ మూర్తుజా అలీ, జవీద్‌లు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లాలో మంత్రుల పర్యటన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

వైద్య, ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిలు బుధవారం రోజున నిర్మల్ పట్టణం, బోథ్ మండల కేంద్రాల్లో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 8.45 గంలకు నిర్మల్‌కు చేరుకుంటారు. ఉదయం 9.15 గంటలకు ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలిస్తారు. అక్కడి నుంచి బయలుదేరి 11 గంటలకు బోథ్ చేరుకుంటారు. బోథ్‌లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంరతం అక్కడే ఏర్పాటుచేసిన సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.

## ప్రోటోకాల్ పాటించడం లేదని కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రారంభోత్సవ శిలాఫలకాలపై ప్రోటోకాల్ పాటించడం లేదని మంగళవారం రోజు కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా సోన్ ఎంపిపి మానస హరీష్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా శిలాఫలకాలపై ప్రోటోకాల్ పాటించడం లేదని, సంబంధిత నాయకులను అగౌరవపరుస్తున్నారని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిలకుంట సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి, నాయకులు హరీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపట్నంలో ప్రజాగోస బీజేపి భరోసా

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మంలడంలోని భూపాలపట్నం గ్రామంలో ప్రజాగోస బీజేపి భరోసా శక్తి కేంద్రం సమావేశాన్ని మంగళవారం భాజపా నాయకుడు పాల్వాయి హరీష్‌బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూముల సమస్యలు శాశ్వత పరిష్కారం కొనుగొంటుందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రతీ నిరుపేదలకు ఇల్లు కట్టించే బాధ్యత భారతీయ జనతా పార్టీ తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు ఎలుముల శంకర్, మండల ఇంచార్జి ముత్తు అశోక్, శక్తి కేంద్ర ఇంచార్జి జాగరి రమేష్, బజరంగ్‌దళ్ మండల అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, మండల ప్రదాన కార్యదర్శి రాచర్ల మహేష్‌యాదవ్, బీజేవైఎం అధ్యక్షుడు బనర్కర్ సాయి, తిరుమల శ్యామ్‌రావు,శ్రీశైలం, బూరం చెన్నమల్లు జెల్ల సంతోష్, రాజేష్, సుభాష్, అల్సా గట్టు సదానం, జంగిటి లచ్చన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేషస్పందన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి -చంద్రయ్య మెమోయిరల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేషస్పందన వచ్చినట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో 28 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 12 మందికి శస్త్ర చికిత్స అవసరమని లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తామని, అదే విధంగా ప్రతీ శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసి, గోపి పాల్గొన్నారు.

## నిరాలలో ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమం

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని నిరాల గ్రామంలో ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆర్టీసీలో సురక్షితమైన ప్రయాణం గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చౌదరి సునంద, ట్రాఫిక్ ఇన్‌చార్జి రాములు ఉన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## ప్రజలకు మెరుగైన సేవలను అందించాలి

తిర్యాని,ప్రభాతవార్త;



ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని 108 పర్యావేక్షణ అధికారులు తిర్యాని మండలంలోని 108,102 సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం తిర్యాని మండల కేంద్రంలోని 108, 102 వాహనాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిఎం స్వామ్రాట్, ఈఎంఈ సతీష్‌లు మాట్లాడుతూ అత్యవసర వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు తమ సేవలను అందించి వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వారు 108,102 సిబ్బందికి సూచించారు. అలాగే ఈ వాహనాలకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సి జనార్ధన్, ఎఫ్‌ఈ ఎండి తాజోద్దీన్, 108,102 సిబ్బంది వాసు, నరేష్, దినేష్, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



చింతగూడ కోయవాగు గ్రామానికి చెందిన సమీనా బేగంకు మంగళవారం మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీనా బేగంకు నలుగురు ఆడపిల్లలు కాగా గత 5 సంవత్సరాల క్రితం ఆమె భర్త మృతి చెందడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఆమె కుమార్తె పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

## రెండు ఒర్రెలపై వంతెన పనులు ప్రారంభం

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని సులుగుపెల్లి గ్రామానికి సమీపంలో గత తీగల ఒర్రె సలుగుపెల్లి గ్రామ సమీపంలోని నాగులమ్మ ఒర్రెపై వంతెన పనులకు మంగళవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ వంతెనలు పూర్తయినట్లయితే వర్షాకాలం మండల వాసుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పంద్రం పుష్పలత, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిడెం సకారం, కో-ఆప్షన్ సభ్యులు బషరత్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ కుర్సింగ ఓం ప్రకాష్, సర్పంచ్‌లు, ఎంపిటిసి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విహార యాత్రకు కేరళ గ్రామర్ పాఠశాల విద్యార్థులు

జైనూర్,ప్రభాతవార్త :



జైనూరు మండల కేంద్రం లోని కేరళ గ్రామర్ పాఠశాల విద్యార్థులు మంగళవారం విహారయాత్రకు వెళ్లారు. నిర్మల్ జిల్లా పొచ్చెర జల పా తానికి వెళ్లి అక్కడ ప్రాకృతిక సౌంద్యాలను తిలకించారు. జలపాతం యొక్క విశిష్టతలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. అనంతరం జల పాతం వద్ద ఉన్న గార్డెన్‌లో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జమీల్, హెచ్‌ఎం శేఖ్ అఖిల్, పాఠశాల డైరెక్టర్ రిజ్వానా, ఉపాధ్యాయులు ఇందల్, జయశ్రీ, ఆస్మా సాజిదా, సుఖదేవి, సంగీత, సీత, రూప, సయ్యద్ అలం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే సిఎం కేసీఆర్ లక్ష్యం

- అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి - పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి సిఎం కెసిఆర్ లక్ష్యంగా పనిచేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల అర్బన్ మండల అంబారీపేట్ గ్రామంలో మంగళవారం రూ.15 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి,మండల పరిషత్ నిధులు రూ.10 లక్షలతో స్కూల్లో అదనపు తరగతులు,కళ్యాణ మండపంలో టాయిలెట్ల నిర్మాణం కోసం అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అంబారీపేట్ గ్రామానికి చెందిన ముగ్గురు ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన రూ.3 లక్షల విలువగల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పల్లెలకు మహర్దశ వచ్చిందని,పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి సాధిస్తున్నాయని,పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు.దేశంలో లక్షకు పైగా గ్రామాలు ఉంటే రాష్ట్రంలో 12697 గ్రామాలు ఉన్నాయని, దేశంలో ఉత్తమ గ్రామాల సర్వేల్లో మొదటి పది గ్రామాలు తెలంగాణవేనని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో జిల్లా రెండవ స్థానంలో నిలిచిందన్నారు. 8 వేల నుండి 12 వేలకు గ్రామ పంచాయతీలు పెరిగాయని,అందులో 4 వేలు కొత్తగా గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయని అన్నారు. ప్రతి గ్రామానికి కార్యదర్శిని నియామకం చేసి 15 వేల నుండి 22 వేలకు జీతాలు పెంచి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములను చేశామని గ్రామంలో పల్లె ప్రకృతి





వనం,వైకుంఠ దామం,కంపోస్టు షెడ్డు,ట్రాక్టర్,ట్యాంకర్,హరితహారం ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో 172 చెరువులను బాగు చేశామని,తూములు ఏర్పాటు చేశామని,చెక్ డ్యాం నిర్మాణం చేపట్టామని,కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరగడం జరిగిందని అన్నారు.దేశంలో 24 గంటల కరెంట్ ఎక్కడా లేదని రాష్ట్రంలో కరెంట్ పోతే వార్త అని అన్నారు.సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందు వరుసలో ఉందని సిఎం సహాయనిధి,కళ్యాణలక్ష్మి చెక్కులను, ఆసరా, గీతా, కార్మిక, చేనేత, వృద్ధాప్య, ఒంటరి మహిళ పెన్షన్ ఇలా అందిస్తున్నామని, రైతు బంధు, రైతు భీమా దేశానికే ఆదర్శమని అన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.అర్బన్ పార్కు ఏర్పాటు ద్వారా గ్రామంలో మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉందని అన్నారు.గ్రామంలో ఆలయ అభివృద్ధికి,నూతన గ్రామ పంచాయతీ,సిసి రోడ్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.మాస్టర్ ప్లాన్ విషయంలో ప్రతి పక్షాలది అసత్య ప్రచారం అని ప్రభుత్వం రైతుల భూములు తీసుకోవడం అసత్య ప్రచారం మాత్రమేనని,జగిత్యాల అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ ఒక అడుగు మాత్రమేనని,ఇంకా అభ్యంతరాల స్వీకరణ జరిగిందని,రైతులకు,ప్రజలకు అండగా ఉంటానని ఎవరికి అన్యాయం జరుగదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ములాసపు లక్ష్మి,జెడ్పిటిసి మహేష్,సర్పంచ్ గోడిసెల గంగాధర్,ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి,ఉప సర్పంచ్ నారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు ఆది మల్లేషం,వెంకటేశ్వర ఆలయ చైర్మన్ బక్కన్న,వైస్ చైర్మన్ గంగాధర్,నాయకులు శంకరయ్య, వెంకటేశం, నారాయణ, రాజు, గంగారెడ్డి, వెంకన్న, యూత్ అధ్యక్షులు శేఖర్, ఎఈ రాజమల్లయ్య, ఎంపిడివో, నాయకులు పాల్గొన్నారు.

# సైన్స్ అంటే సత్యాన్వేషణ

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** విద్యార్థులు ఎప్పుడు నిత్య సాధకులు కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.మంగళవారం గీతనగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ముఖ్య అతిథిగా ఎస్పి అఖిల్ మహాజన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సబ్జెక్ట్ ఫోరమ్ జిల్లా స్థాయిలో టెస్ట్ నిర్వహించడం చాలా సంతోషకరం అన్నారు.విద్యార్థులు ఎల్లప్పుడు లక్ష్యాలని నిర్దేశించుకొని చదివి ముందుకు వెళ్లాలని సూచించారు.సైన్స్ అంటే నిత్య సత్యాన్వేషణ దృక్పథం అలవరుచుకోవడమే అన్నారు.జిల్లా స్థాయి ప్రథమ స్థానం నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో




ఎఫ్‌పిఎస్‌టి జిల్లా అధ్యక్షుడు పులిరాజ్,పాముల దేవయ్య, శైలజ, భాగ్య రేఖ, శ్రీనివాస్, విజయ్, దోర్నాల భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# అనుమతులు లేకున్నా అక్రమ తవ్వకాలు





- అక్రమంగా మట్టి తరలిస్తున్న కాంట్రాక్టర్ - నిమ్మపల్లి-మరిమడ్ల తారు రోడ్డుకు మట్టి

**కోనరావుపేట,ప్రభాతవార్త:** పేదోడి ఇంటికి తట్టెడు మట్టి తీస్తేనే రెవెన్యూ అధికారులు హంగామా చేసి, కేసులు పెడతమని బెదిరింపులకు పాల్పడే పరిస్థితి ఉన్న రోజుల్లో ఏకంగా జేసీబీ సహాయంతో రెవెన్యూ గుట్ట నుంచి మట్టిని తరలిస్తున్న చర్యలు తీసుకునే వారే కరువయ్యారు. తారు రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్ నిబంధనలు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా రెవెన్యూ గుట్టకు జేసీబీ సహాయంతో మట్టిని తరలిస్తున్నారు. ఇదంతా కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామ శివారులో గల మూలవాగు ప్రాజెక్ట్ పైకి వెళ్లే మార్గం పక్కకు గల రెవెన్యూ గుట్టకు జేసీబీ సహాయంతో మట్టిని తీసి, ట్రాక్టర్లతో రోడ్డు మట్టిని తరలిస్తున్నారు. దాదాపుగా రూ.3.5 కోట్ల వ్యయంతో మరిమడ్లకు 2.5 కిలో మీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణం పనులను కాంట్రాక్టర్ చేపట్టారు. కాగా తారు రోడ్డు నిర్మాణంలో భాగంగా గుట్ట నుంచి మట్టి తీసి రోడ్డుకు తరలిస్తున్నారు. రోడ్డుకు మట్టిని తరలించేందుకు రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మట్టిని తీసుకెళ్తున్నారు. ఇప్పటికి మండలంలో అక్రమంగా మట్టిని తరలిస్తూ, గుట్టలను, చెట్లను మాయం చేస్తున్న తరుణంలో కాంట్రాక్టర్ రోడ్డు కోసం రెవెన్యూ గుట్టకే జేసీబీని పెట్టి తవ్వించడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి, సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్జీ 2 ఏరియా జిఎంతో ఇఅండ్ఎం ఓసిపిల జిఎం సమావేశం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం ఎ.మనోహర్‌తో ఇఅండ్ఎం ఓసిపిల జిఎం వై.గోపాల క్రిష్ణమూర్తి మంగళవారం జిఎం ఛాంబర్‌లో సమావేశం అయ్యారు. సమావేశంలో ఏరియాకు సంబంధించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు విఘాతం కలగకుండా భారీ యంత్రాల పని తీరు, పూర్తి పని గంటలు వినియోగించే విధంగా యంత్రాల అందుబాటు, మరమ్మత్తులకు సంబంధించిన విడి భాగాలు తదితర విషయాలపై చర్చించారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ ఉన్నారు.

## రక్షణపై అవగాహన సమావేశం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రామగుండం రీజియన్ రక్షణ జిఎం ఎస్.సాంబయ్యతో కలిసి రక్షణ అధికారులతో అవగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ అండర్ మేనేజర్ కార్పొరేటర్ కార్తీక్ లైవ్ డెమోన్ట్రేషన్ ద్వారా సింగరేణిలో జరుగుతున్న ప్రమాదాలను బొగ్గు మంత్రిత్వ శాఖ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసే విధానాన్ని ఏరియా రక్షణ అధికారులకు అవగాహన కల్పించారు. సమావేశంలో ఆర్జీ 2 ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణాధికారి ఆర్జీ 3 సిహెచ్.వెంకట రమణ, ఏరియా రక్షణ అధికారి ఆర్జీ 2 బండి సత్యనారాయణ, రక్షణ అధికారి ఓసిపి 2 నారాయణ, రక్షణ అధికారి ఎఎల్‌పి ఎం.రమేష్ తదితరులున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణపై సమీక్ష

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రెమెడియేషన్ మేషర్స్ కింద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంలో భాగంగా ఈ నెల 26న ఆదివారం న్యూమారేడుపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్జీ 2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాట్లపై మంగళవారం కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎం ఎ.మనోహర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ వైద్య శిబిరం పెంచికల్‌పేట, న్యూమారేడుపాక, అల్లూరు, వీర్లపల్లి గ్రామాల ప్రజల కోసం నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహరావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ధనుంజయ, పర్యావరణ అధికారి రాజారెడ్డి, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, సీనియర్ సెక్యూరిటీ అధికారి వి.వి.రమణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమీ, ఇఇ సివిల్ వినయ్, సాగర్, ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాక్రిష్ణ తదితరులున్నారు.

